ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
ఆకర్షణీయమైన వేతనం అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 11 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 97
Saturday 11 July 2026 | Vol.No 28 Issue No .97
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## కాంగ్రెస్ ప్రచారాసభగా

# రైతు ఆశీర్వాద సభ



- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం
- తెలంగాణలో 20 ఎంపి సీట్లు గెలిపిస్తే రాహుల్ ప్రధాని
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు
- కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కివేస్తా
- బావామర్దులు కలసి ఊరుమీద పడి తిరుగుతున్నారు
- కెసిఆర్‌ను ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేసేశాం
- మధిర రైతు ఆశీర్వాద సభలో భరోసా నిధులు విడుదల
- సభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం,జూలై10 : ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా..ఎన్నికల ప్రచార సభగా మారింది. రాహుల్‌ను ప్రధానిని చయేయడమే తమ లక్ష్యమని సిఎం రేంవత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 20 పార్లమెంట్ సీట్లు గెలిపించాలని, దీంతో రాహుల్‌ను ప్రధానిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని కూడా రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. మిగతా 2లో..




## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

- డిప్యూటి సిఎం అభ్యర్ధనతో సిఎం రేవంత్ అంగీకారం

ఖమ్మం,జూలై10 : ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న మిగతా 2లో..



## గతంలో రైతుబంధు కోసం

# తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం,జూలై10 : తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని మిగతా 2లో..



## కమీషన్ల కోసమే

# కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన

నల్లగొండ,జూలై10 : కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిగతా 2లో..

## నీటిపారుదల మంత్రిగా

# హరీష్ చేసిందేమిటి?

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి



హైదరాబాద్,జూలై10 : మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శు క్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు. హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం మిగతా 2లో..

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన




సిద్దిపేట,జూలై10 : ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు మిగతా 2లో..

## టిఆర్ఎస్‌ను గెలిపిస్తే..

# అక్క రాజ్యం చూపిస్తా



- తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తాం
- గిరిజనుల సమస్యపై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క

భద్రాద్రి కొత్తగూడెం,జూలై10 : ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీ సహకారం కావాలని ప్రజలను కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని మిగతా 2లో..

## ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు

- ప్రత్యేక దృష్టి పెట్టిన నగర పోలీసులు, • అత్యాధునిక సాంకేతికతో అరికట్టే చర్యలు



హైదరాబాద్,జూలై10 : ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నగర పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టీజీఐసీసీసీలో సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు మిగతా 2లో..

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు



- ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల

హైదరాబాద్,జూలై10 : కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని మిగతా 2లో..

## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

- హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
- ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
- ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్,జూలై10 : ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోదని మిగతా 2లో..

## సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన

- ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన డిజిపి
- టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సిఎం ఆదేశం



అమరావతి,జూలై10 : సోషల్ మీడియా అంశంపై ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ జరిగింది. శు క్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై డీజీపీ, ఇతర పోలీస్ మిగతా 2లో..

## సోషల్ మీడియాలో అతికి కళ్లెం

- సమాజానికి నష్టం కలిగించేలా తయారైన రోగం, • అసత్యాలతో రాజకీయ బురదజల్లుతున్న ప్రచారం, • ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ సమకూర్చే ఆలోచన, • ప్రపంచ వ్యాప్తంగా కఠిన చర్యలు అమలుపై అధ్యయనం, • కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పార్థసారథి




అమరావతి,జూలై10 :సోషల్ మీడియా వల్ల సమాజానికి ఉపయోగంతో పాటు తీవ్ర నష్టం కలిగించే 'రోగంగా' మారుతోందని ఎపి కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేబినేట్ వివరాలనురాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజల ఆలోచనా విధానం, పాలనా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని కేబినెట్‌లో చర్చ జరిగిందని చెప్పారు. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి విలేకర్ల సమావేశంలో వివరించారు. విద్వేష ప్రచారం, వ్యక్తిత్వ మిగతా 2లో..

## గ్రామాల్లో రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

- 10 భారీ మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ల ఏర్పాటు
- నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లు
- 2,943 తాగునీటి పథకాలకు అనుమతులు మంజూరు
- పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణ
- కేబినేట్ భేటీలో 30కి పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

అమరావతి,జూలై10 :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దాదాపు 30కి పైగా కీలక అజెండా అంశాలకు ఆమోదం లభించింది. వాటిలో ముఖ్యంగా.. మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాల్లో రూ.9,355 కోట్లతో 10 భారీ మల్టీ విలేజ్ తాగునీటి పథకాల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లతో 2,943 తాగునీటి పథకాలకు అనుమతులు మంజూరు చేశారు. పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణతో పాటు, కుప్పంలో ఫీడర్ ఛానెల్స్, బీరగానిపల్లె రిజర్వాయర్ పనులకు కేబినెట్ ఆమోదం లభించింది. భూసమీకరణ నిర్ణయాలు.. అమరావతిలో రెండో విడత కింద భూములిచ్చే 7 గ్రామాల రైతులకు రూ.లక్షన్నర వరకు సాగు రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2026 జనవరి 6 మిగతా 2లో..



## ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు

ఎక్కువగా జరుగుతున్న 80 క్రిటికల్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్‌పై నమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల్లో 99 శాతం రిపీటెడ్ వైలేషన్స్ ఉన్నట్లు వెల్లడించారు. తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై నిఘా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, లేన్ క్రమశిక్షణ పాటించక పోవడం వంటి ఉల్లంఘనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఓఆర్ఆర్‌పై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యలో వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపవద్దని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు. వాహనం ఏదైనా కారణంతో ఆగిపోతే వెంటనే 14449 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన

అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియోలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం వెంటనే టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కొత్తగా పీపీలను నియించు కోవాలని ఏపీ కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్యాలు, అసలు విషయాలు వక్రీకరిస్తే మాత్రం ఉపేక్షించవద్దని మంత్రు గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఈరోజు నుంచే సోషల్ మీడియాపై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాపై ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీలో కూడా చర్చించాలని ఆదేశించింది. వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం నుంచి దృష్టి మరల్చేందుకు కొత్త పద్ధతి ఎన్నుకున్నా రని మంత్రులకు సీఎం చంద్రబాబు చెప్పారు. వారు కావాలని ఎమ్మెల్యేలను రెచ్చగొడుతున్నారని... వైసీపీ వాళ్లు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సూచించారు. వైసీపీ ట్రాప్‌లోకి లాగేందుకు చూస్తోందని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతపురం సహా మిగతా జిల్లాలలో జరిగిన సంఘటనలను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లిన సమయంలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. రెవెన్యూ, ఇతర సమస్యలపై కూడా ఫోకస్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు. 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్ధాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈఃఒ) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ ప్రచారాసభగా రైతు ఆశీర్వాద సభ

అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు. 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని.. ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ. 1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం అని రేవంత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను చీల్చారు. ఇతర పార్టీలను కూడా లొంగదీసుకుని లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఎలా అయినా ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ విషయంలో వారు విజయం సాధించడానికి అవకాశం ఉందని రేవంత్ అన్నారు. ఇకపోతే రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్లల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం. కల్వకుంట్ల కుటుంబంలో ఒకరంటే ఒకరికి నమ్మకం లేదు. కుళ్లు, కుతంత్రాలు, కుట్రలతో బయటకు వస్తున్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్లపై పడి తెగ తిరుగుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విషప్రచారం చేశారు. ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.. సలసల మాడిపోతారు. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పారు. ఇప్పుడు పొంగులేటి 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. బీజేపీతో హరీశ్ రావు మంతనాలు జరుపుతున్నారో, లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలి. కారు పార్టీలో ఉంటావో లేదో కేసీఆర్‌పై ఒట్టేసి హరీశ్ రావు చెప్పాలి. తాటిచెట్టంత పెరిగినా ఆయనకు బుర్రలో గుజ్జు లేదు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని కేటీఆర్ చెల్లెలే చెబుతున్నారని తెలిపారు.

## సోషల్ మీడియాలో అతికి కళ్లెం

హననం చేసే సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను గుర్తించేందుకు ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ సమకూర్చాలని ఈ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై అన్ని ఎస్‌హెచ్‌ఓలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారని పేర్కొన్నారు. సైబర్ ఇన్వెస్టిగేషన్‌లో నైపుణ్యం కలిగిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అవసరమైతే నియమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలు సోషల్ మీడియా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయన్న అంశంపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సంప్రదాయ మీడియాకు ఉన్న జవాబుదారీతనం, నైతిక విలువలు సోషల్ మీడియాలో కనిపించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం, అసత్య సమాచారం పెరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను రాజకీయ ప్రత్యర్థులపై దాడులు, అసత్య ప్రచారం కోసం కొందరు దుర్వినియోగం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇటువంటి కార్యకలాపాలకు కొన్ని రాజకీయ పార్టీలు కూడా ఆర్థిక సహకారం అందిస్తున్నాయని విమర్శించారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై డీజీపీ, పోలీసు అధికారులు క్యాబినెట్‌కు సమగ్ర నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. విదేశాల్లో అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు, భారత ఐటీ చట్టంలోని లోపాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు వివరించారు. మహిళలను, బాలికలను కించపరిచే పోస్టులు, వ్యక్తిత్వ హననం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని ప్రభుత్వం సహించదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారని తెలిపారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై చట్టాలను మరింత బలోపేతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారని చెప్పారు. రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సోషల్ మీడియా దుర్వినియోగం, ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. సోషల్ మీడియా దుర్వినియోగ నియంత్రణపై దేశ, విదేశాల్లో అమలులో ఉన్న ఉత్తమ విధానాలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓఎం) అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

# గ్రామాల్లో రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

కంటే ముందు తీసుకున్న రుణాలకు మాత్రమే ఈ మాఫీ వర్తిస్తుంది. భూములిచ్చిన, ఇవ్వబోయే రైతులకు ఏటా మెట్ట భూములకు రూ.3 వేలు, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున కౌలు పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. దీనితో మొత్తం కౌలు మెట్ట రైతులకు రూ.40 వేలకు, జరీబు రైతులకు రూ.60 వేలకు చేరనుంది. రెండో విడత భూసమీకరణ పరిధిలోని 307 ఎకరాల ఇనాం భూములకు గానూ దేవదాయశాఖకు రూ.159 కోట్ల పరిహారం చెల్లించేందుకు ఆమోదం తెలిపారు. సీఆర్డీఏ ఆమోదించిన సంస్థలకు, ఎన్‌ఎఫ్‌డీబీ భారీ అక్వేరియం-కార్యాలయానికి, అలాగే ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ సంస్థలకు భూకేటాయింపులు జరపనున్నారు. నెల్లూరులో ఐటిసి హోటల్, కడపలో మాధవి హోటల్, విజయవాడలో సరోవర్ పోర్టికో హోటల్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలను ఆమోదించారు. కడపలో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్మెంట్ పార్కు ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్త పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్రంలో భారీ కాన్సర్ట్ (సంగీత/సాంస్కృతిక ప్రదర్శనలు)ల నిర్వహణకు ప్రత్యేక విధానాన్ని ప్రతిపాదించారు. పర్యాటక ప్రచారానికి రూ.50 కోట్లు కేటాయించారు. ఎస్ఐపీబీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో 63 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో 'అంబేద్కర్ గురుకుల సీవోఈ' ల ఏర్పాటుకు ఆమోదం లభించింది. విద్యార్థులకు ఐఐటీ జేఈఈ, నీట్ పరీక్షల కొరకు రెసిడెన్షియల్ కోచింగ్ ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఓకే చెప్పింది. విశాఖపట్నంలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఆమోదం లభించింది.

## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలి

- ప్రాణహితలో నీళ్లు పారుతున్న కనిపించడం లేదా
- ఎపికి సాయం చేసేందుకే రేవంత్ మిన్నకున్నారు
- యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ మహాధర్నా

యాదాద్రి భువనగిరి,జూలై10 : కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలన్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు, చింతల వెంకటేశ్వర్లు, క్యామ మల్లేష్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కన్నెపల్లి నుంచి 93.5మీటర్ల నుంచి నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాణహిత జలాలను ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నదని మండిపడ్డారు. సీజన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 50టీఎంసీల జలాలను దిగువకు తరలిపోయినట్టు గణాంకాలే వెల్లడిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించుకోవడమే అత్యంత ముఖ్యమని వారు అన్నారు. ఎత్తిపోయడానికి నీళ్లే లేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన గంటల్లోనే దిగువన.. పట్టిసీమ, తాడిపూడి పంపులను ఏపీ సర్కార్ ఆన్ చేసినా గుర్తించడం లేదా అని అన్నారు. తెలంగాణలో వానల్లేక పంటలు ఎండుతున్నా, మేడిగడ్డలో ప్రాణహిత వరద పారుతున్నా గోదావరి జలాలను ఎత్తిపోయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతులురావడం లేదన్నారు. కానీ, అందివచ్చిన అవకాశంగా చంద్రబాబు సర్కార్ మాత్రం నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది. ఆంధ్రాకు నీళ్లు పారించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. పట్టిసీమకు గోదావరిని పంపేందుకే ఇక్కడ పట్టించుకోవడం లేదా అని నిలదీసారు. రేవంత్ సర్కార్ తీరుతో ప్రాణహిత జలాలు తెలంగాణకు కాకుండా పోతున్నాయి. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నది. మొత్తంగా ఏపీ కోసమే రేవంత్ సర్కార్.. కన్నెపల్లి పంపులను ఆన్‌చేయడం లేదని వారు ఆరోపించారు.

# టిఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా

తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. మీ గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీకి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# ఎత్తిపోతల పంచాయితీ !

కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బిఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్దం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి పోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని కూడా హరీస్ రావు అన్నారు. కేవలం ఎన్డీఎస్ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. కేవలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు కూడా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది. బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదీగాక ఎస్సారెస్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్ట్‌లను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని,మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16-46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించే నది. రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత-గోదావరిలో వినియోగయోగ్య మైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించు కోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటిమట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించ వచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు. గత వరద అనుభవాల ప్రకారం, సాంకేతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజనీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరాల కోసం అత్యసవర కార్యాచరణ సిద్దం చేయాలి. అదికూడా యుద్ధప్రాతిపదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం కూడా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.

## నిరుపేద వధువు వివాహానికి రూ.20 వేల ఆర్థిక సాయం

**- గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్**



హైదరాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు సంఘం ప్రతినిధులు శుక్రవారం నగరంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ అధ్యక్షుడు తోకల శంకర్ గంగపుత్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ సారంగాపురం మండలం రేచపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశాసినట్లు చెప్పారు. అలాగే ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో జరుగుతున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రూ.5,116 విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల లచ్చయ్య, తోకల నరసయ్య, జుంబర్తి రాజ నరసయ్య, రేచపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు జుంబర్తి నరసయ్య, ఉపాధ్యక్షుడు బింగి రాజాం, ప్రధాన కార్యదర్శి పాకాల గంగాధర్, దొంతాపూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పందిరి సుధాకర్, ఉపాధ్యక్షుడు కొంద్ర రాజన్న, ప్రధాన కార్యదర్శి మాటూరి నర్సయ్యతో పాటు గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అక్కన్నపేట మండలం జనగామలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 10 :జిల్లా కేంద్రంలోకార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి ,జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శివయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఇతర ముఖ్య నేతలు , అధికారులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు సంపత్ ను అభిందింవి సత్కరించిన మంత్రులు

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

జనగామలో ఆయిల్ ఫామ్ సాగు కోసం మొక్కలు నాటినందున మీకు అభినందనలు.. తన 8 ఎకరాల్లో ఆయిల్ ఫామ్మొక్కలునాటుతున్న రైతుసంపత్కిఅభినందనలుఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి 5 ఎకరాల పైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశాంఆయిల్ ఫామ్ డిమాండ్ కి తగ్గ ఉత్పత్తి లేదు.. రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలిమనకు కూత వేటు దూరంలో నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి విజ్ఞప్తి అన్ని గ్రామాల సర్పంచ్ లు , ప్రజా ప్రతినిధులు అధికారులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలిజిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతుంది.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు దాటిస్తే 5 లక్షలు ,పెద్ద గ్రామాల్లో 200 ఎకరాల పైన సాగు ప్రోత్సహిస్తే 10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తాం..ఎల్ నినో రాబోతుంది..తీవ్ర కరువు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయి.. రైతులు ఆరుతడి



పంటలు వేసుకోవచ్చు5 ఎకరాలు ఉన్న రైతు 3 ఎకరాలు ,10 ఎకరాలు ఉన్న రైతు 7 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలిదీని ద్వారా కోతుల బెడద ఉండదు , వాతావరణ మార్పులు ఇబ్బంది ఉండదు..4 సంవత్సరాల వరకు అంతర్ పంటలు సాగు చేయవచ్చు.. ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుంది రైతు భరోసా వస్తుంది. ఎకరాకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు సబ్సిడీ ఇస్తుంది.. ఎకరాకు 50 వేల రూపాయలుఅందిస్తున్నాం.నర్మేట లో 40 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ ఫామ్ వస్తుంది..రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహనకల్పించాలి..కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి ద్వారా ఫ్రం లకు శంకుస్థాపన చేసుకుంటున్నాం టామ్ కాం కంపనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగాలు రావడానికి ఉద్యోగ మేళా ఉపయోగించుకోవాలి..

మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ..

ఈ ప్రాంతంలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పటికే 14 వేల ఎకరాల్లో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందిఆయిల్ ఫామ్ సాగు చేసే వారికి 4 సంవత్సరాల వారికి సబ్సిడీ వస్తుందిరైతు భరోసా ఇస్తారు.. దేశానికి ఆయిల్ ఫామ్ అత్యవసరం..ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయి.. ఆయిల్ ఫామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు మనమే ఉత్పత్తి పెంచాలి 4 సంవత్సరాలు ఓపిక పడితే తర్వాత మంచి లాభాలు ఉంటాయి.. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగింది.. గోదాం లు నిండి ఉన్నాయి..కేంద్ర ప్రభుత్వం నుండి బయటకు రైస్ ఎగుమతి కావడం లేదు..అదనంగా ఎఫ్ సి ఐవాళ్ళు రైస్ తీసుకోవడం లేదు..దీనికి ఆయిల్ ఫామ్ కి పెద్దగా నీళ్ళు అవసరం లేదు..హుస్నాబాద్ కి దగ్గరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది ..మనం ఎక్కువగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయిఆయిల్ ఫామ్ సాగువిషయంలోప్రోత్సాహకాలు ఉండాలి.. జిల్లాలో 50 వేల ఎకరాలు విజయవంతంగా పూర్తి చేస్తే ఇతర రైతులు ముందుకు వస్తారు చెన్నూరు లో కూడా ఆయిల్ ఫామ్ సాగు వైపు చూస్తున్నారురాజకీయ నాయకులు అధికారులు గ్రామాల్లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించాలి 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ 5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే జిల్లా ఇంచార్జీ మంత్రి గా నేను కూడా 5 లక్షలు ఇస్తాను..

# పాడి రైతుల సంక్షేమానికి కృషి..

**- గేదెల కొనుగోలుకు సహకారం , - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో) : పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే గేదెల కొనుగోలుకు సహకారం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన మినీ డైరీ పథకానికి ఎంపికైన 12 మంది రైతులు గేదెలు కొనుగోలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వెళుతున్న సందర్భంగా శుక్రవారం ఐడిఓసి ఆవరణలో వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు గేదెల కొనుగోలుకు రూ.2 లక్షలకు గాను 60 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని,మిగిలిన 40 శాతం బ్యాంకు లోన్ పొందడం జరుగుతుందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని మంచి అధిక పాల ఉత్పత్తిని ఇచ్చే గేదెలు ఉండడంతో పాడి రైతులను అక్కడికి పంపిస్తున్నట్లు తెలిపారు.గేదెల కొనుగోలుకు సంబంధిత శాఖల పలువురు అధికారులు కూడా రైతుల వెంట అక్కడికి వెళ్లి సహకరిస్తారన్నారు. రైతులు కొనుగోలు చేసిన గేదెలు జాగ్రత్తగా వారి ఇంటికి చేరేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని నుషిత, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్ నారాయణ,ఎల్డియం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

**- ప్రతిరోజూ 8 శాతం చొప్పున పురోగతి నమోదు చేయాలి**

**- బీఎల్‌వోల పనితీరుపై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా కలెక్టర్లకు ఈసీఐ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ ఆదేశం**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-10(విజన్ ఆంధ్ర) : ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను జూలై 24 నాటికి వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 22 శాతం ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని, గడువులో సగం సమయం పూర్తైన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లో ప్రతిరోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, మిగిలిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే వాలంటీర్ల సహకారం తీసుకోవాలని సూచించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయని బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనితీరు బలహీనంగా ఉన్న వారికి అధికారులు, సూపర్‌వైజర్లు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలను సంప్రదించి పురోగతిని సమీక్షించాలని కలెక్టర్లకు సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధనల ప్రకారం చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డాక్టర్ పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. ఎస్ఐఆర్ అమలులో మెరుగైన పనితీరు కనబరిచిన నల్గొండ జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, 21.94 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఫారాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులో వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎలక్షన్ డీటీ ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 14వ తేదీ న జాబ్ మేళా

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజ్**



గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లాలో ఆల్ గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులు (ఎంఎల్ టి,ఎంపిఎచ్ డబ్యూ,ఈటి, అన్ని ఒకేషనల్ కోర్సులు)ఈ ఈ సంవత్సరాలలో (2023-24,2024-25,2025-26) పూర్తిచేసిన విద్యార్థులు ఈనెల జూలై 14 తారీఖున మంగళవారం రోజు మహబూబ్నగర్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో అప్రెంటిషిప్ కం జాబ్ మేళా నిర్వహించబడుతుంది కావున ఇట్టి జాబ్ మేళాకు జోగులాంబ గద్వాల్ డిస్టిక్ లోని ఒకేషనల్ విద్యార్థులందరూ మీ యొక్క సర్టిఫికెట్స్ తీసుకొని హాజరు కాగలరని, ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగులాంబ గద్వాల్ డిస్టిక్ ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజ్ తెలియజేయడం జరిగింది.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ మధు మోహన్,గద్వాల్ తహసీల్దార్ హరి కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల,సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నీటి కొరత నేపథ్యంలో ఆరుతడి పంటల సాగే ఉత్తమ ప్రత్యామ్నాయం

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప**

గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున,రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సముదాయంలోని జిల్లా వ్యవసాయం శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రధాన సాగునీటి వనరులైన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు,నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం,రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ పరిధిలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు నీటి వినియోగంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని కోరారు.వరి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా పెసర, మినుము,కంది, జొన్న, సజ్జ, రాగులు,చిరుధాన్యాలు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలను,ముఖ్యంగా స్వల్పకాలిక రకాలను సాగు చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు డ్రిప్ ఇరిగేషన్,స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను అనుసరించాలని,ఒకవేళ వరి సాగు తప్పనిసరి అయితే తడిఆరబెట్టే పద్ధతిని పాటించాలని తెలిపారు.భూమిలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచేందుకు మల్చింగ్ చేయడంతో పాటు పశువుల ఎరువు,వర్మీ కంపోస్ట్, ఘన జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో తెల్లదోమ,పేనుబంక,నల్లి వంటి చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు పొలాలను నిరంతరం పరిశీలిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని,కలుపు మొక్కలను తొలగించి పొలాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు తక్కువ నీటితో పెరిగే పశుగ్రాస పంటలను సాగు చేయడంతో పాటు పాడి



పరిశ్రమ,గొర్రెలు,మేకలు,కోళ్ల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందాలని సూచించారు.వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందిస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 9.75 టీఎంసీల పూర్తి సామర్థ్యం ఉన్న జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 5.729 టీఎంసీల స్థూల నీటి నిల్వ, 2.022 టీఎంసీల ప్రత్యక్ష (లైవ్) నీటి నిల్వ మాత్రమే ఉందన్నారు. అందుబాటులో ఉన్న ప్రత్యక్ష నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందని,దీంతో జూరాల కుడి, ఎడమ ప్రధాన కాలువలు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌ల ద్వారా ఈ ఖరీఫ్‌లో సాగునీటి సరఫరా ఉండదని తెలిపారు. మొత్తం 3,89,700 ఎకరాల ఆయకట్టు ఉన్న రైతులు నీటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12న ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 10 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ లో ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ నిర్వాహకులు వడ్డీ లలితా రావు, హసీనా సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లలితారావు,హసీనా మాట్లాడుతూ అంబేద్కర్ భవన్లో ఈనెల 12న కాజీపేట, హనుమకొండ, వరంగల్ ప్రాంతాల వారి కోసం ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని, ఈ ఫ్యాషన్ షో లో వివిధ కేటగిరీలలో పురుషులు, స్త్రీలు, గృహిణులు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు పాల్గొనవచ్చు అన్నారు. ఈ పోటీలో పాల్గొనుటకు మోడల్స్ ఒక్కొక్కరికి ఎంట్రీ ఫీజు 999 రూపాయలు నిర్ణయించడం జరిగిందని, ట్రై సిటీలోని యువత, స్త్రీలు, పిల్లలు, వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యూట్యూబర్లు, మోడల్ రంగంలో నిష్ణాతులు పాల్గొంటున్నారని, ఈ అవకాశాన్ని మోడల్స్ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ నిర్వాహకులు వనజ, రోషిని, సనాత బస్సుమ్,మహిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఆటో స్టాండ్లకు షెడ్ల నిర్మాణం కోరుతూ కమిషనర్‌కు వినతిపత్రం

**- షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం: మున్సిపల్ కమిషనర్ హామీ**



కొత్తగూడెం బ్యూరో, జూలై 11(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం పట్టణంలోని ఆటో స్టాండ్లకు షెడ్లు నిర్మించాలని కోరుతూ కొత్తగూడెం ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధి బృందం శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సుజాతకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ, గత మున్సిపల్ పాలకవర్గం హయాంలో ఆటో స్టాండ్లకు షెడ్లు నిర్మించాలని అనేక దఫాలు ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. అప్పటి సీపీఐ కౌన్సిలర్ల చొరవతో మున్సిపల్ కౌన్సిల్‌లో షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఆమోదం కూడా లభించిందని గుర్తుచేశారు. ఈ విషయాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆటో స్టాండ్లకు షెడ్ల నిర్మాణం కోసం అంచనా వ్యయ ప్రతిపాదనలు (ఎస్టిమేట్) సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆటో యూనియన్ ప్రతినిధుల వినతిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఆటో స్టాండ్లలో షెడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు అబ్బులు, కార్యదర్శి దేశి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు శీను, చప్పిడి కోటేశ్వరరావు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధ్యాయ అవార్డులు2026కు దరఖాస్తుల గడువు జూలై 13

**- అర్హులైన ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: డీఈవో**

**- 10 ఏళ్ల సేవ పూర్తి చేసిన ఉపాధ్యాయులకు జాతీయ అవార్డుల అవకాశం**



కొత్తగూడెం బ్యూరో, జూలై 11(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్, ఎయిడెడ్, కేంద్ర విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులు జాతీయ ఉపాధ్యాయ అవార్డులు2026 కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) సూచించారు. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, సృజనాత్మక బోధన పద్ధతుల అమలు, సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వంటి అంశాల ఆధారంగా ఉపాధ్యాయుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవార్డులకు కనీసం 10 సంవత్సరాల రెగ్యులర్ సేవ పూర్తి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే స్వీకరించబడతాయని, అభ్యర్థులు తమ సేవలు, విజయాలు, వినూత్న కార్యక్రమాలకు సంబంధించిన పత్రాలు, ఫోటోలు, వీడియోలతో కూడిన పోర్ట్‌ఫోలియోను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, జూలై 13, 2026 చివరి తేదీ కావడంతో జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోపు తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా విద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

# కబ్జాలు చెయ్యం...... అభివృద్ధి చేస్తాం !!

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం**

**- మాపై భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం**

**-మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాస్తులు మింగిండు**

**-విలేకరుల సమావేశంలో టీజీ ఆర్టీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సంచలన వ్యాఖ్యలు**



రంగారెడ్డి జిల్లా బ్యూరో/అబ్దుల్లాపూర్ మెట్ జూలై (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో చేపట్టినాటి నుండి ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, అభివృద్ధిలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక వందల కోట్ల రూపాయల నిధులతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని శస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని టీజీ ఆర్టీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులకు కుట్ర కుతంత్రాల్లో భాగంగా ఎమ్మెల్యేపై అనుచితంగా భూకబ్జా ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మునుగనూరు గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి టీజీ ఆర్టీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. భూ కబ్జా ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డికి మల్ రెడ్డి రాంరెడ్డి కౌంటర్ ఎటాక్ చేశారు. సర్వే నంబర్ 44 భూములపై మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన ఆరోపణలను రాంరెడ్డి తిప్పికొట్టారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరులోని సర్వేనెంబర్ 44లో 40 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా గురైనట్లు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ధీటుగా స్పందించారు. మునగనూరు సర్వే నంబర్ 44లో మాపై వస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. మేము కానీ, మా నాయకులు గాని ఎలాంటి ల్యాండ్ కబ్జాల చేయలేదన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను కాపాడాలనే మా ఉద్దేశమన్నారు. మా ప్రాంతం అభివృద్ధి చేయడమే మా లక్ష్యం, జరుగుతున్న అభివృద్ధి చూడలేక ఇలాంటి ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. మేము ఏం చేస్తున్నామో ప్రజలకు, మీడియాకు తెలుసన్నారు. ఒక్క గజం గాని, ఒక్క ఎకరం గాని ఎక్కడైనా కబ్జా చేసిన, కొన్న వాస్తవాలు మీడియాలో రాయవచ్చన్నారు. గతంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో పనిచేసినటువంటి దివంగత ఎమ్మార్వో విజయరెడ్డి మృతికి కారణం మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డినే మూల కారణమన్నారు. మాపై ఆరోపణలు చేయడం కిషన్ రెడ్డి మానుకోవాలని హెచ్చరించారు. అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మాజీ ఎమ్మెల్యే కంకణం కట్టుకున్నారని, కేటీఆర్ ఒత్తిడితోనే మునగనూరుకు వచ్చి ఆరోపణలు చేయడం ప్రజలు ఎవ్వరు నమ్మరు అన్నారు. 2023లో రిజిస్ట్రేషన్ జరిగితే అప్పుడు అధికారంలో ఉన్నదెవరు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. మునగనూరు భూముల్లో ప్రభుత్వబోర్డులు పాతించినదే మల్‌రెడ్డి రంగారెడ్డి అని, మాకు అభివృద్ధిపై తప్పితే మీలాగా భూముల దోపిడిపై దృష్టిలేదని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో అబ్దుల్లాపూర్‌మెట్ మహిళ తహసీల్దార్‌పై పెట్రోల్ దాడికి కారణం కిషన్‌రెడ్డి తీరేనని, 14ఏళ్లుగా కిషన్‌రెడ్డి నుంచి భూములు కాపాడుతూ వచ్చామన్నారు. వీలైతే పేదలకు ఇళ్లస్థలం అడుగుతాం తప్పితే, వారిలాగా కబ్జాలు చేయబోం ఆయన స్పష్టం చేశారు. ఇక ముందు లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమని, అందుకు తగ్గట్టుగా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. భూముల కబ్జా విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆ భూముల్లో ప్రభుత్వ బోర్డులను సైతం ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. తమ దృష్టి మొత్తం అభివృద్ధిపైనే ఉందని, కిషన్‌రెడ్డి మాదిరిగా భూముల దోపిడిపై లేదన్నారు. ఫార్మాసిటీ భూముల పరిహారం, ఇబ్రహీంపట్నం బస్‌డిపో పక్కన కబ్జా, మునగనూరు, అబ్దుల్లాపూర్‌మెట్ ఇలా అనేక చోట్ల వారి భూదోపిడికి అంతేలేదన్నారు.

14ఏళ్లుగా కిషన్‌రెడ్డి నుంచి ఇక్కడి భూములను కాపాడుతూ వచ్చామన్నారు. అవసరమైతే పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని మాత్రమే తాము కోరుతామని చెప్పారు. కిషన్‌రెడ్డి కబ్జాలే అబ్దుల్లాపూర్‌మెట్‌లో తహసీల్దార్‌పై పెట్రోల్ దాడికి దారితీశాయన్నారు. పాలనను పక్కన బెట్టి వ్యసనాలపై దృష్టిపెట్టే వారితో చెప్పించుకునే స్థితిలో తాము లేమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ హయాంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా మలక్‌పేట్‌ను తీర్చిదిద్దిన ఘనత మల్‌రెడ్డి రంగారెడ్డిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఎక్కువ నిధులు పొందిన వాటిలో ఇబ్రహీంపట్నం నాల్గో స్థానంలో ఉందని చెప్పారు. కిషన్‌రెడ్డి తీరు మార్చుకోకపోతే ఇకపై తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాంరెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మాజీ కౌన్సిలర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఐలయ్య కురుమ, సహకార సంఘం బ్యాంకు చైర్మన్ జైపాల్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, టిపిసిసి సభ్యులు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్ కురుమ, కాంగ్రెస్ పార్టీ యాచారం మండల మాజీ అధ్యక్షులు మస్కు నరసింహ, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ఎస్సార్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి10 జూలై : సిద్దిపేట జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్సార్ ప్రక్రియ పైన సంబంధిత అధికారులందరితో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సమగ్ర ఓటరు జాబితా సవరణ(SIR) ప్రక్రియలో జిల్లాలో వేగం పెంచాలని సూచించారని, ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం తో పాటు డిజిటలైజేషన్ సైతం తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గలు ఈఆర్ఓ మీ మండలాల ఏఈఆర్ఓ, సూపర్ వైజర్ లతో మాట్లాడుతూ వేగం పెంచేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో పూర్ ఫర్ఫామెన్స్ ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాల్లో ఏఈఆర్ఓ లు పర్యవేక్షణ చేసి బిఎల్ఓ, సూపర్ వైజర్ లతో పని చేయించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్కువ మంది సిబ్బందిని సమకూర్చుకుని వారితో వార్డుల్లో బిఎల్ఓలతో ఎన్యూమరేషన్ ఫార్మ్స్ నింపడం తో పాటు డిజిటలైజేషన్ యుద్ద ప్రతిపాదకన పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్, తహసిలదార్లను ఆదేశించారు. మండలాల్లో ఎలక్షన్ విధులు నిర్వహించే ఏ శాఖ అధికారి అయినను SIR ప్రక్రియ కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, సూపర్ వైజర్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ, సిసి లు, వాలంటీర్స్, ఫీల్డ్ లో బిఎల్ఓ మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఒక పక్క ప్రణాళికతో ప్రతి గ్రామపంచాయతిలో అదనపు సిబ్బందితో SIR పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ ఈ రోజు సాయంత్రం 100శాతం డిస్ట్రిబ్యూషన్ చేయించాలనీ ఆదేశించారు. బిఎల్ఓ మొబైల్ లో బుక్ ఏ కాల్స్ పెండింగ్ ఉంచకుండా వాటినీ డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు. నియోజకవర్గం వారిగా చాలా సీరియస్ గా పనిచేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్, ఏఓ రాజ్ కుమార్, డి డబ్ల్యూ ఓ శారద ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్, ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 10 ( విజన్ ఆంధ్ర ) : 5000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ళ రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ కాకతీయ కాలనీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుడిమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన, జైలు పాలైన, పోలీస్ కేసులు ఎదుర్కొన్న, బైండోవర్ అయిన, గాయపడిన, క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను నాటి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత ఉద్యమకారులు తమ జీవితాలలో మార్పు వస్తుందని ఆశించినా విరుద్ధంగా నిరాశ ఎదురై అనేక మంది మనోవేదనతో కాలం వెలిబుచ్చారని, అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల 25 వేల పెన్షన్, ఫ్రీ బస్ పాస్, ఆరోగ్య బీమా, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యా ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. స్వతంత్ర సమరయోధులను గుర్తించి వారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టే తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల కు సామాజిక భద్రత, ఆర్థిక ప్రోత్సాహం అందించాలని అన్నారు. ఈ నెల 17న ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు ప్రక్రియపై సలహాలు, సూచనలు కలిగిన వినతి పత్రాన్ని కేకే కమిటీకి అందజేస్తామని గుడిమళ్ళ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ సభ్యులు వొడపెల్లి శ్యామ్‌కృష్ణ, బొలిశెట్టి అశోక్, చాంద్ పాషా, మనోహర్ రావు, యం.డి. ఖదీర్, దాసరి జనార్దన్, టీన్ స్వామి, చెన్నూరి నటరాజ్, మొలంగూరి నెల్సన్, ముగుసలా దేవేందర్ రెడ్డి, మీర్జా అంజాద్, సువర్ణ లతా, గోపనబోయిన రాజు, ఐమాడిశెట్టి రాజు, యేడునూరి రాజమౌళి, జక్కుల స్వామి, యాదవ్, షైక్ దస్తగిరి, మాస్కె కరుణాకర్ కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కోస్ట్ రైల్వే
విశాఖపట్నం
Follow us on @SCoRailway
వెబ్సైట్: scor.indianrailways.gov.in
PUB/SCoR-083

**టెండరు నోటీస్ నెం. 08-మెకానికల్- డబ్ల్యూహెచ్ఎస్-టిపిటివై-26-27 తేది 07.07.2026**

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి కొరకు Dy.CME/CRS/TPTY ఈ క్రింద పేర్కొన్న టెండర్ నెంబర్‌కు సంబంధించి, నిర్దీత గడువు తేదీన ఉదయం 11:00 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ సవరించిన బిడ్‌లను నిర్దీత గడువు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అటువంటి ఆఫర్లు ఏవైనా స్వీకరించబడితే అవి పరిగణనలోకి తీసుకోబడవు.

**క్రమ సంఖ్య:** 01 **పని వివరాలు:** 08-Mech-WHS-TPTY-26-27 **తేదీ:** 07.07.2026 - తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ వద్ద "వీల్ షాప్ యొక్క POH మరియు IOH కార్యకలాపాలను అవుట్‌సోర్సింగ్ చేయడం". **అంచనా వ్యయం:** రూ. 2,19,14,649.26/- **బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,38,300/- **పూర్తి చేయు కాలం:** 24 నెలలు. **ముగింపు తేదీ:** 29.07.2026న 11:00 గంటలకు.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in. టెండర్ పూర్తి వివరాలను చూడగలిగే ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

అదనపు టెండర్ షరతులు/వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి) మరియు టెండర్ పత్రాలు, సవరణల డౌన్‌లోడ్ కోసం, దయచేసి మా వెబ్‌సైట్ https:// www.ireps.gov.in కు లాగిన్ కండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, సిఆర్ఎస్, తిరుపతి.

**ఇ- టెండరు నోటీస్ నెం. జిఎన్‌టి/ఇ.02/టిఆర్‌డి/ 2026-27**

ఈ క్రింది పనుల కోసం కాంట్రాక్టర్ల నుండి **05.08.2026న 15:30** గంటల వరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

**క్రమ సంఖ్య:** 01 **టెండర్ టైటిల్ :** జిఎన్‌టి డివిజన్: నల్లపాడు-నంద్యాల సెక్షన్‌లో విశ్వసనీయత మరియు భద్రతను మెరుగుపరచడానికి OHE/PSI మౌలిక సదుపాయాల అప్‌గ్రేడేషన్. టెండర్ రిఫరెన్స్ నం: GNT/E.02/TrD/2026-27. **అంచనా విలువ (రూ.):** 85,76,453/-; **బయానా సొమ్ము ధరావత్తు:** (రూ.):1,71,500/-; **టెండర్ ఫారం ధర (వాపసు రానిది) (రూ.):** లేదు.

ఆన్‌లైన్ ద్వారా ఇ-బిడ్‌లను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: **05.08.2026న** 15:30 గంటల వరకు.

వివరణాత్మక సమాచారం కోసం, 09.07.2026 నుండి 05.08.2026న 15:30 గంటల వరకు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

తదుపరి సమాచారం లేదా సవరణలు కేవలం www.ireps.gov.in అనే ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే తెలియజేయబడతాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిఆర్‌డి, గుంటూరు.

SCoR-A067

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండర్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవ డానికి, దయచేసి https://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధిపై సర్పంచ్ లు దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10,(విజన్ ఆంధ్ర) : గ్రామపంచాయతీలలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్ స్వచ్ఛభారత్ మిషన్ స్టేట్ మోడల్ అధికారి శ్రీధర్ తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లకు గ్రామ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్ లు తమ గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో పగటిపూట వీధి దీపాలు వెలగకుండా నియంత్రికలు బిగించి విద్యుత్ ఆదా చేయాలని, గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు పడవేయకూడదని, భారీ వర్షాల సమయంలో మురికి కాలువలలో చేరి మురుగునీటి ప్రవాహానికి అడ్డుపడి మురుగునీరు నివాసాలలోకి చేరుతుందని తెలిపారు. ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రం చేయాలని, పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టా లని తెలిపారు. తద్వారా వర్షాకాలంలో అంటు వ్యాధు లు ప్రబలకుండా నియంత్రించవచ్చని తెలిపారు. గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నీరు నిలవ ఉండే చోట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పాఠశాలలలో మూత్రశాలలు, అదనపు గదుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని, సెలవు దినాలలో నిర్మాణాలను ధ్వంసం చేస్తున్నారని, అట్టి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఎస్.ఈ. సిద్దిక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంత చేయాలి

**కేంద్ర ఎన్నికల కమిషన్ అదనపు కమిషనర్ పవన్ కుమార్**







అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 10,(విజన్ ఆంధ్ర) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంత చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ అదనపు కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘ కార్యాలయం నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణలో భాగంగా సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ఈ నెల 24వ తేదీ వరకు పూర్తి చేయాలని తెలిపారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో 15 శాతంలోకి డిజిటలైజేషన్ జరిగిందని, ఇందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో 50 శాతానికి పైగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, ఆయా జిల్లాల కలెక్టర్లు తీసుకున్న చర్యలను అన్ని జిల్లాల కలెక్టర్లు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50 శాతం పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కమిషన్ కు వివరించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరించిన ఫారాలను తిరిగి సేకరించడం, డిజిటలైజేషన్ చేయడంలో వాలంటీర్లుగా ప్రత్యేక కార్యదర్శులు, ఐ కె పి వి.ఓ.ఎ. లు, గ్రామ పెద్దలు, పటేళ్లు, యువకులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవడం జరిగిందని, ఆదివాసి పెద్దలు, రాయి సెంటర్ల సహకారం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో నిర్దేత గడువులో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువు కు ప్రాణం పోసిన వైద్యులు శ్రీనివాస్ గోపతి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 10,(విజన్ ఆంధ్ర ) : డబ్బులేనిదే జబ్బు తగ్గని ఈరోజుల్లో లక్షల రూపాయల వైద్యం ఉచితంగా అందించ్చారంటే నమ్మశక్యం కాదు... కానీ అది నిజమని నిరూపించారు మంచిర్యాల పట్టణంలోని మల్లికార్జున్ పిల్లల ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ గోపతి. శుక్రవారం ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు శ్రీనివాస్ గోపతి మాట్లాడారు. దాహెగాం మండలం కు చెందిన రాజ్ కుమార్ నాగేశ్వరి దంపతులకు ఇద్దరు (ఆడ ) కవల పిల్లలు జన్మించారు. (మొదట ఒకరు 13 వందల గ్రాముల బరువు, మరొకరు 6 వందల గ్రాముల బరువు) 6 వందల గ్రాముల బరువుతో జన్మించిన శిశువు ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉందని, అతితక్కువ బరువుతో జన్మించిన శిశువు ను ఆసుపత్రి లోనే వేరుగా ప్రత్యేక గది లో ఐసియు వెంటిలేటర్,సీప్అఫ్ వంటి మిషన్ల ద్వారా రాత్రింబవళ్లు సిబ్బంది సహకారంతో వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చికిత్స అందించడం జరిగిందన్నారు. సుమారు 40 రోజులకు పైగ చికిత్స అందించి, శుక్రవారం ఆసుపత్రి నుండి డిస్చార్జి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం శిశువు బరువు కేజీ వంద గ్రాములు పెరగడమే కాకుండా ఆరోగ్య వంతంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి అరుదైన చికిత్సల కోసం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్తే సుమారు రూ,15 లక్షల వరకు ఖర్చు అవుతాయని అన్నారు. లండన్ దేశంలో నవజాత శిశువు కేంద్రాల్లో వైద్యం అందించిన అనుభవం ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని పేద కుటుంబానికి చెందిన వీరి ఆర్థిక పరిస్థితి గమనించి తమ ఆసుపత్రి లో ఉచితంగా వైద్యం అధించడం జరిగిందన్నారు. అనంతరం శిశువు తల్లిదండ్రులు మాట్లాడుతు మాకు ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా మా శిశువు కు మరో జన్మ ప్రసాదించిన వైద్యులు శ్రీనివాస్ గోపతి, ఆసుపత్రి సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పేరులేని వెంచర్.. కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి కన్నం

**-లేఅవుట్ పేరుతో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి ప్లాట్లుగా మార్చే కుట్ర?**
**-అనుమతులు లేకుండానే అభివృద్ధి పనులు**
**-అధికారుల మౌనం వెనుక మర్మమేంటి**



సంగారెడ్డి బ్యూరో, జూలై :10(విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ భూమిని లక్ష్యంగా చేసుకుని అక్రమ వెంచర్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 158/ూలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు పక్కా ప్రణాళికతో వెంచర్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఎలాంటి అధికారిక లేఅవుట్ అనుమతులు లేకుండానే భూమిని చదును చేయడం, అంతర్గత రహదారులు వేయడం, కాంపౌండ్ వాల్ నిర్మించడం, ప్లాట్ల కోసం గుంతలు తవ్వడం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా మార్చే ప్రయత్నాలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.అధికారుల మౌనం అనుమానాలకు తావుప్రభుత్వ భూమిలో ఇంత పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నా రెవెన్యూ, మున్సిపల్, టీజీఐఐసీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా? లేక ఎవరి ఒత్తిళ్లకైనా తలొగ్గారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.వందల కోట్ల ప్రభుత్వ ఆస్తి ప్రమాదంలో?ప్రస్తుతం రియల్ ఎస్టేట్ విలువలు పెరిగిన నేపథ్యంలో ఈ ప్రభుత్వ భూమి మార్కెట్ విలువ వందల కోట్ల రూపాయలకు చేరే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అలాంటి విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలిఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ భూమిని యథాతథ స్థితికి తీసుకువచ్చి ప్రజల ఆస్తిని పరిరక్షించాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం హాజరే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతానికి పెంచడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని భుక్తాపూర్ కాలనీలోని వెటర్నరీ ఆసుపత్రి భవనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన తరగతి గదులను మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, డీఈఓ మాధవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 15 ఏళ్లుగా మూతపడి ఉన్న 13 పాఠశాలలను తిరిగి ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ బడుల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందనీ, బడికి నూతన ఫర్నిచర్‌ను అందించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వడ్డించేందుకు వీలుగా త్వరలోనే ప్రత్యేక షెడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ప్రీ-ప్రైమరీ తరగతులను సైతం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసిన స్థానికులను, రిటైర్డ్ ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, ప్లేట్లను పంపిణీ చేశారు. అంతకుముందు పశువైద్యశాల ఆవరణలో రూ.2 లక్షలతో నిర్మించిన షెడ్డును కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు తీసుకున్న పలువురికి కలెక్టర్ చేతుల మీదుగా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామారావు రాథోడ్, ఏడీ గోపీకృష్ణ, ఎంఈఓ సోమయ్య, వయోవృద్ధుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డా. దేవీదాస్ దేశ్‌పాండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి ముగ్గురికి తీవ్ర గాయాలు

బద్వేలు, జూలై 10 (విజన్ ఆంధ్ర) బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల బోయినపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చేపట్టారు గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు గాయపడిన వారి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కొరకు కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు ప్రమాదాన్ని గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



# ఎమ్మెల్యే మెప్పు కోసమే నగేష్ ఆరాటం
# కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్




ఆదిలాబాద్, జులై10 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో, బీజేపీ నాయకుడు ఎన్రాల నగేష్ చేసిన వ్యాఖ్యలు జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 72ల3 సర్వే నంబర్ లోని స్థలం ప్రభుత్వ భూమి అని, దానిపై ఎలాంటి క్రయవిక్రయాలకు ఆస్కారం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినా.. ఎమ్మెల్యే పాయల్ శంకర్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన భార్య పేరుపై ఏకంగా 11 ప్లాట్లను ఎన్వోసి రద్దు చేసి మరీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మంగేష్ మీడియాకు ఆధారాలు చూపించారు. అంతేకాకుండా అదే సర్వే నంబర్‌లో తన అల్లుడు సిద్ధార్థ పేరుపై నాలుగు ప్లాట్లను, మరో రెండు ప్లాట్లను తన పనివాళ్ల పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ధ్వజమెత్తారు. ఈ పూర్తి వ్యవహారంపై త్వరలోనే తాము కలెక్టర్ మరియు ఎస్పీలకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేపై ఎలాంటి ఆరోపణలొచ్చినా వెంటనే ప్రెస్ మీట్ పెట్టి ఖండించే నగేష్‌కు ఈ భూకబ్జాల నిజాలు తెలియవా అని ప్రశ్నించారు. కేవలం ఎమ్మెల్యే మెప్పు పొందేందుకే నగేష్ ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని, ఒక బీసీ ఎమ్మెల్యే డబ్బులు సంపాదించుకోవద్దా అని నగేష్ ప్రశ్నిస్తున్నారని, న్యాయంగా సంపాదిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.
కంది శ్రీనివాస రెడ్డి నిర్మించిన ప్రజాభవన్‌ను కూలగొడతామంటూ నగేష్ చేసిన వ్యాఖ్యలను మంగేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజాభవన్ అనేది కంది శ్రీనివాస రెడ్డి తన సొంత డబ్బులతో ప్రజల సేవ కోసం నిర్మించుకున్న భవనమని, అందులో ఎలాంటి అక్రమాలు లేవని, దానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. గత నాలుగేళ్లుగా ప్రజాసేవా భవన్ ఆవరణలో పేదలకు నిరంతర అన్నదానం చేస్తూ లక్షలాది మంది ఆకలి తీరుస్తున్న వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. ఒక న్యాయవాదిగా నగేష్‌కు అన్ని విషయాలు తెలిసినప్పటికీ, నిజాలు తెలుసుకోకుండా కేవలం ఎమ్మెల్యేను సమర్థించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీజేపీ పార్టీ కార్యాలయ స్థలంపైనే అనేక అనుమానాలు ఉన్నాయని, నిజంగా అది సక్రమమైన స్థలమే అయితే ప్రారంభోత్సవానికి రాష్ట్ర పార్టీ పెద్దలు ఎందుకు రాలేదని మంగేష్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖిజర్ పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ మహబూబ్, కాంగ్రెస్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, ఎంఏ షకీల్, నిమ్మల గౌతమ్ రెడ్డి, పోతారెడ్డి, మంచాల మల్లయ్య, ప్రభాకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి
## కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ పవన్ కుమార్ శర్మ




ఆదిలాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి, మరియు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి ఐటిడిఏ పీఓ మంద మకరందు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.06 శాతం పూర్తయిందని, అలాగే ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తయిందని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్‌కు వివరించారు. దీనిపై పవన్ కుమార్ శర్మ స్పందిస్తూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓ) నిరంతరం మాట్లాడుతూ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పనితీరులో వెనుకబడిన బీఎల్ఓలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అవసరమైతే వారికి సహాయకులను నియమించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.బీఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షావీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్థానిక అధికారులతో సమావేశమయ్యారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతి బూత్ లెవల్ అధికారికి రోజుకు 100 ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలనే రోజువారీ లక్ష్యాన్ని నిర్ణయించామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో, అలాగే గ్రామాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం వార్డు ఆఫీసర్లు, ఇతర అధికారులు మరియు వాలంటీర్లను బాధ్యులుగా నియమించాలన్నారు. శనివారం నాటికి ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలను పక్కాగా నమోదు చేసి, ఆదివారం నాటికి ఆ ఫారాలన్నింటినీ సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు నలంద ప్రియా, వివిధ మండలాల ఎంఆర్ఓలు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలి-డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి



జనగామ, జూలై10(విజన్ ఆంధ్ర)బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలి అని డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంనకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు రాజకీయంగా చైతన్యం పొంది, తమ ఓటును తామే వినియోగించుకుని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణకు బహుజన నాయకత్వం అవసరమని, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని ముఖ్యమంత్రిగా చేయాలంటే ప్రజలంతా ఏకమవ్వాలని అన్నారు.ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, యువతే భవిష్యత్తుకు మార్గదర్శకులని పేర్కొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ మాట్లాడుతూ భువనగిరి సభ విజయానికి వెన్నెముకగా నిలిచిన జనగామ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు పాలకుర్తి మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బాలకృష్ణ, హరికృష్ణ,సురేష్ కుమార్ , కార్యకర్తలు రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గడ్డం కృష్ణ, జనగామ నియోజకవర్గ ఇంచార్జి సీసా శ్రీధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి మంద దిలీప్, జిల్లా యూత్ అధ్యక్షులు పిట్టల. సురేష్, జిల్లా నాయకులు అంజిత్ పాషా, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి వంశీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పానుగంటి నర్సింగరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వెంపటి అజయ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా,జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముక్క విష్ణు, జనగామ టౌన్ అధ్యక్షులు గుజక రాజు , టౌన్ యూత్ అధ్యక్షులు పానుగంటి కృష్ణ , పట్టణ యూత్ కార్యదర్శి ఎనగందుల ఉమేష్ ,పార్టీ నాయకులు, యువకులు, మహిళలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పన్ పల్లిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
## మొత్తం ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలు 1035

**300 మంది దరఖాస్తు ఫారాలు డిజిటలైజేషన్ పూర్తి**
**గ్రామ ప్రజలు, ఎంపీఓ సమక్షంలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు**
**స్థలం కేటాయింపులో గ్రామ సర్పంచ్ షహజాది అయ్యూబ్ ఖాన్ సముచిత నిర్ణయం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 ( విజన్ ఆంధ్ర ) : ఎస్ఐఆర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నదని గ్రామ సర్పంచ్ షహజాది అయ్యూబ్ ఖాన్ అన్నారు. బిఎల్ఓ, జిపిఓ కే జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిన్నటి వరకు 300 మంది ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను డిజిటలేషన్ పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోగల సర్పన్ పల్లిలో ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు అంగన్వాడి భవన నిర్మాణ స్థలం వివాదం ఒక కొలిక్కి వచ్చిందని ఆయన తెలిపారు. ఎంపీఓ భూతరాజు కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడి భవనం నిర్మాణానికి స్థలం వివాదం గత కొన్ని రోజులుగా కొనసాగుతున్నదని ఆయన చెప్పారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి భవన నిర్మాణం స్థలం గురించి ఫిర్యాదు అందిందని ఆయన అన్నారు. శాసనసభాపతి ఆదేశం మేరకు ఎంపీఓ గ్రామ ప్రజల వినతిని అనుసరించి అంగన్వాడి భవనం నిర్మాణానికి వివాదంగా కొనసాగుతున్న స్థలం విషయంలో పంచనామా నిర్వహించారు. ఎంపీఓ సమక్షంలో గ్రామ ప్రజలు రెండు వర్గాలుగా ఏర్పడి తీవ్రవాదోపవాదాలు జరిగాయి. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ షహజాది అయ్యూబ్ ఖాన్ మందిరం పక్కనున్న 120 గజాలలో 60 గజాలు అంగన్వాడి భవన నిర్మాణానికి, మిగిలిన 60 గజాలలో తదితర కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని ప్రజల సమక్షంలో తెలిపారు. గ్రామం ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ అన్నదమ్ముల మెలిగేందుకే ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని గ్రామ సర్పంచ్ వెల్లడించారు. రెండు వర్గాల ప్రజలు సర్పంచ్ నిర్ణయానికి కట్టుబడి అంగన్వాడీ భవనం నిర్మాణానికి సహకరిస్తారని సర్పంచ్ ఆకాంక్షించారు. అంగన్వాడి భవనం నిర్మాణం చేపడితే డ్వాక్రా మహిళల సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ సాబేర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 10,(విజన్ ఆంధ్ర)ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు నిర్వహించిన సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను కాలానుగుణంగా మెరుగుపరుచుకోవాలని, భౌతిక శాస్త్ర బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, సమగ్ర విద్య అభ్యసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆధునిక బోధన పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన దానికంటే విద్యార్థులు చూస్తూ నేర్చుకుంటారని, ప్రతి విద్యార్థికి డిజిటల్ లిటరసీపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తూ, కృత్యాధార బోధన ద్వారా అభ్యసనాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సరిపడా ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పూర్తి స్థాయిలో ఉందని, ఖాళీగా ఉన్న చోట విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యాశాఖ జిల్లా, మండల అధికారులు క్రమం తప్పకుండా తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షిస్తారని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర): మహిళల సమస్యల పట్ల పోలీస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కార విధానం, స్టేషన్ నిర్వహణ మరియు పరిశుభ్రతను ఆయన స్వయంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి మహిళా ఫిర్యాదుదారితో అత్యంత గౌరవంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను పూర్తిగా తెలుసుకుని వెంటనే స్పందించాలని, అవసరమైన చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య తలెత్తే కుటుంబ వివాదాల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరించాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా కౌన్సెలింగ్, చట్టపరమైన చర్యలను సమన్వయంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణ, భద్రతకు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని, బాధితుల్లో నమ్మకం, విశ్వాసం కల్పించే విధంగా పోలీసులు పనిచేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, కేసుల దర్యాప్తును నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. ఫణిదర్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం**

వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో):వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరామర్శించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధితులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్, మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన మందులు, పోషకాహారం సకాలంలో అందించాలని ఆదేశించారు. ప్రతి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్, వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా లో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ వెల్లడి

సిద్దిపేటజిల్లా ప్రతినిధి జూలై 10సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి ప్రజలు తమ ఫిర్యాదులు రోజంతా వివిధ సమయాల్లో వస్తుండటంతో ప్రతి ఒక్కరి సమస్యలను సమర్థవంతంగా స్వీకరించి పరిష్కరించే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్, ఐపీఎస్ గారు సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఫిర్యాదులు ప్రతి పని దినంలో లిమధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటలలి వరకు స్వయంగా స్వీకరించనున్నారు. అందువల్ల సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఫిర్యాదుదారులు కమిషనరేట్ కార్యాలయాన్ని ఆయా సమయంలోనే సంప్రదించాలని కోరడమైనది.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ములుగు జిల్లా కలెక్టర్

### శుక్రవారం ప్రత్యేక సమగ్ర సవరణ 2026 పై చర్చ



ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధిశుక్రవారం ప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. సమావేశంలో ఓటర్ల నమోదు, ఓటరు జాబితాల సమగ్ర సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణలపై సమీక్షించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, ఎలక్షన్ సూపరిండెంట్ సలీం తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నారుమడి దశలోనే ఉల్లికోడు పురుగు నివారణ చేపట్టాలి

### అగ్రికల్చర్ విద్యార్థులతో క్షేత్ర పరిశీలన చేసిన 'జీ చంద్రయ్య " కిసాన్ ఫెడరేషన్ నేత



మల్లంపల్లి జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధివరి నారుమడి దశలోనే ఉల్లికోడు, కాండం తొలిచే పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జి. చంద్రయ్య సూచించారు. శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలో జయశంకర్ భూపాలపల్లి అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులతో కలిసి ఆయన తన సొంత వరి పొలంలో నారుమడిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తన వ్యవసాయ అనుభవాలను వివరించారు. ఉల్లికోడు, కాండం తొలిచే పురుగుల వల్ల వరి దిగుబడిలో 40 శాతం వరకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. నారుమడి దశలోనే నివారణ చర్యలు చేపట్టకపోతే, పంట దుబ్బు వేసే సమయంలో మొక్కలు ఉల్లికోడుగా మారి 4-5 మొక్కలు గొట్టం పోతాయని అన్నారు. దీన్నే రైతులు "ఉల్లికోడు రాగి గొట్టం" అని పిలుస్తారని వివరించారు. నారు పోసిన 10వ రోజు ఒక ఎకరం నారుమడికి ఒక కిలో 3+ గుళికలను ఇసుకతో కలిపి సమానంగా చల్లి, 5 సెం.మీ నీరు పెట్టి సలుపుకోవాలని సూచించారు. నాటు వేసిన 30 రోజుల్లోపు ఎకరాకు 8 నుండి 10 కిలోల 3+ గుళికలను 5 సెం.మీ నీటిలో చల్లాలని తెలిపారు. ఇలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని చెప్పారు. కొన్ని ఫర్టిలైజర్ షాపులు, కంపెనీల దళారులు అమాయక రైతులను "గంట గోలీలు", "బయో గోలీలు" పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. వాటివల్ల దిగుబడి తగ్గి, పెట్టుబడులు రాక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### ప్రజాస్వామ్యనికి పునాది ఓటు హక్కు

### 39 వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 10,(విజన్ ఆంధ్ర) ంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల 39 వ డివిజన్ లోని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) ప్రక్రియలో పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమం త్వరిత గతిన పూర్తి చేయాలని 39 వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం 39 వ డివిజన్ లో సర్ ఫారం లు పూర్తి చేసిన వాటిని బి ఎల్ వో లకు అందజేశారు. ఈ సందర్భంగా సునీత ప్రభాకర్ మాట్లాడుతు.. ప్రజాస్వామ్యంలో పునాది లాంటిది మన ఓటు హక్కు అని తెలిపారు. గత నెలలో ప్రారంభమైన సర్ ప్రక్రియ ఈ నెల 24 వరకు కొనసాగుతుందని అన్నారు. ఇప్పుడు ఈ బృహత్తరమైన సర్ ప్రక్రియలో ఓటు నమోదు చేసుకోకపోతే రానున్న ఎన్నికల్లో ఓటు కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. 2002 ఓటరు లిస్టులో ఓటు హక్కు వినియోగించుకున్న వారు, అప్పుడు వినియోగించుకోలేని వారు ఈ సర్ ఫారంలో విధిగా నింపాలని తెలిపారు. బి ఎల్ వో, బి ఎల్ ఏ లు, కాంగ్రెస్ యువజన నాయకులు కలిసి కట్టుగా పనిచేసి, ఒక్క ఓటు కూడా తప్పిపోకుండా చూడాలని, ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు.

## ప్రతి ఆరునెలలకోసారి డి వార్మింగ్ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

### జిల్లా ఉపవైద్యాధికారి డా,, మహమ్మద్ అస్గర్‌అలీ



గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో)జూలై 13వ తేది సోమవారం రోజున నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగ అర్బన్ హెల్త్ సెంటర్లో అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లకు రీ-ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఒక సంవత్సరము నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి, యువతకు అందరికి నులిపురుగులు నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించాలని అన్ఆనారు. ఆ రోజున తప్పిన పిల్లలందరికి తిరిగి 20వ తేది సోమవారం రోజున వేయించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి మాత్రాలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో కేజిబివి పాటశాలలలో అంగన్వాడి సెంటర్లలో పంపిణీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఆ రోజున పిల్లలందరు పాఠశాలలకు, కళాశాలలకు అంగన్వాడి కేంద్రాలకు హాజరు అయ్యేవిధంగ సంబంధిత యాజమాన్యానికి ముందు సమాచారం ఇవ్వవలసిందిగ తెలియచేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి మాస్ మీడియా ఆఫీసర్ హీర్య నాయక్, వైద్యాధికారి, డా,, శరణ్య , సూపర్వైజర్ హనుమంతు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో 102 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ నాట్లు

### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్

### ఆయిల్‌పామ్‌తో రైతులకు అధిక ఆదాయం

### ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-10(విజన్ ఆంధ్ర)జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 102 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ నాట్లు చేపట్టారు. జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రైతు గౌరవెల్లి రవీందర్‌రావు 4.5 ఎకరాల పొలంలో నిర్వహించిన నాట్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులు సాధిస్తూ అధిక ఆదాయం పొందుతున్నారని తెలిపారు. రైతులకు ఎదురయ్యే సమస్యలను ఉద్యాన శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సాంకేతిక సూచనలతో పరిష్కరిస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటగా ఆయిల్‌పామ్ రైతులకు అనుకూలమని వివరించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని పేర్కొన్నారు. రైతులకు పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం, తోటల నిర్వహణపై సాంకేతిక సూచనలు అందించిన ఆయన, తెలంగాణ ప్రభుత్వం నాలుగేళ్లపాటు అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కేషు కల్యాంకర్, ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

## జాతీయ మేధావుల వేదికలో ఈసీజీ ఫౌండేషన్ ప్రతినిధులు

### -ప్రముఖులకు మొక్కలు అందజేసి పర్యావరణ పరిరక్షణ సందేశం



హైదరాబాద్/రంగారెడ్డి సిటీ బ్యూరో, జూలై 10 (విజన్ ఆంధ్ర): ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు, మనోవిజ్ఞాన నిపుణులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులతో కూడిన ఈసీజీ ఫౌండేషన్ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో నిర్వహించిన ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ మేధావుల సమావేశంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. "ప్రజాస్వామ్యం, దౌత్యం, అభివృద్ధి" అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జె.పీ.నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈఎఫ్ఎల్యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్. నాగరాజు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అనురాధ జొన్నలగడ్డ మేధోపరమైన ప్రసంగాలతో సభను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఈసీజీ ఫౌండేషన్ సభ్యులు కేంద్ర మంత్రులు, ఉపకులపతులు, విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులతో పరస్పర చర్చలు జరిపి పర్యావరణ పరిరక్షణ, మానసిక ఆరోగ్యం, విద్య, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈసీజీ ఫౌండేషన్ ప్రతినిధి బృందంలో పద్మశ్రీ ప్రొఫెసర్ డా. పి. హనుమంతరావు, ప్రొఫెసర్ డా. మార్కండేయులు పర్యావరణ శాస్త్రవేత్త, ప్రొఫెసర్ డా. తులసి రావు, ఐఎఫ్ఎస్ మాజీ బయోడైవర్సిటీ డైరెక్టర్, డా.నోముల వెంకటేశ్వర్లు సీనియర్ సైకాలజిస్టు, శాంతన్ కుమార్ మాజీ డైరెక్టర్ ఇస్రో, ప్రొఫెసర్ డా. కె.ఎల్. నారాయణరావు సీనియర్ కౌన్సెలర్, సైకోథెరపిస్టు, ప్రొఫెసర్ డా. రామస్వామి రచయిత, కవి, ప్రొఫెసర్ నరసింహదాస్ ఉద్యానవన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ డా. కొడాటి విజయలక్ష్మి సీనియర్ గైనకాలజిస్టు, జన్యు వ్యాధుల నిపుణురాలు, ప్రొఫెసర్ డా.ధనశ్రీ సీనియర్ గైనకాలజిస్టు, ఫిజియాలజిస్టు, డా. శృతి ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్టు, డా. జ్యోత్స్న సీనియర్ శిశు వైద్య నిపుణురాలు, డా.రాజు ఫేషియో మ్యాక్సిలరీ సర్జన్, డా.రామోహన్ వెల్‌నెస్ కోచ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభకు విచ్చేసిన ప్రముఖులు, అతిథులు, మేధావులకు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను అందజేశారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని కేంద్ర మంత్రులు, ఉపకులపతులు, విద్యావేత్తలు మరియు పలువురు ప్రముఖులు అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ఈసీజీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈసీజీ ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటకం, జీవ వైవిధ్య సంరక్షణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూలై 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### ములుగు జిల్లాలో 73,444 మంది పిల్లలకు ఆల్బెండజోల్ పంపిణీ



ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జూలై 13వ తేదీన "జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం", జూలై 20వ తేదీన "మా-అప్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా శిశు ఆరోగ్యము, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణాధికారి డా. నాగ ఆనేష్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాట్లపై సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్, ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమం, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులిపురుగుల నిర్మూలనలో భాగంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేస్తామని చెప్పారు. ములుగు జిల్లాలో 73,444 మంది పిల్లలు ఈ లక్ష్యంలో ఉండగా, జిల్లాలోని 611 అంగన్వాడి కేంద్రాలు, 514 ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నేరుగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి టాబ్లెట్లను అందిస్తారని, దానికి ముందు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తారని తెలిపారు. నేల కాలుష్యం వల్ల వ్యాప్తి చెందే నులిపురుగులు పిల్లల చిన్న ప్రేగులలో చేరి శరీరానికి అవసరమైన పోషకాలను తినేస్తాయని అన్నారు. దీని వల్ల పిల్లల శరీర, మానసిక ఎదుగుదల ఆగిపోయి రక్తహీనత ఏర్పడుతుందని, పాఠశాలలకు క్రమం తప్పకుండా వెళ్లకపోవడం, చదువులో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ , బీసీ సంక్షేమ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నామని డా. నాగ ఆనేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి సంపత్, డిపీఈఎం సాంబయ్య, వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, కిరణ్, అనిల్, నిఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన ఐరన్ షెడ్ ప్రారంభం



మహబూబ్‌నగర్, జులై 09 (విజన్ ఆంధ్ర)మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకితో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, సమర్థవంతమైన పరిపాలనలో వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం సహకరిస్తుందని ఆమె భరోసానిచ్చారు. డీఎంఎఫ్‌టీ (ఐవీఖీ) నిధుల ద్వారా ఈ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరమని ఆమె తెలిపారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి, నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐరన్ షెడ్ పోలీసు సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే సిబ్బంది ఎండ, వానల నుండి ఉపశమనం పొందేందుకు, అలాగే పరేడ్‌లు, శిక్షణ కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు ఇది చక్కగా ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బాలాజీ, ఆర్‌ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి కేసులో ముగ్గురికి 10 ఏళ్ల కఠిన కారాగారం, రూ.1 లక్ష జరిమానా



ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధి2020లో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో జిల్లా జడ్జి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ శుక్రవారం కీలక తీర్పు వెలువరించారు. క్రైమ్ నెం.180/2020, ఎస్.సి.నెం.39/2022, ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ 8(ఛ) తీ/ష 20(ఏ) కింద నమోదైన ఈ కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షలితో పాటు రూ.1 లక్ష జరిమానా విధించారు. నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి 1. చెక్క కుమారస్వామి, 35 సం., డ్రైవర్, పందికుంట గ్రామం, ములుగు మండలం 2. రాయనేని శంకర్, 48 సం., వ్యాపారం, గోరుకొత్తపల్లి గ్రామం, రేగొండ మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 3. రాగుల పోషకాలు ఐలయ్య, 60 సం., కూలి, పందికుంట గ్రామం, ములుగు మండలంఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఉన్న సీఐ దేవేందర్ రెడ్డి, కోర్టు మానిటరింగ్ అధికారి డీఎస్పీ కిషోర్ కుమార్, స్పెషల్ పీపీ రామ్ సింగ్, ప్రస్తుత సీఐ సురేష్, కోర్టు కానిస్టేబుల్ స్రవంతి లను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అభినందించారు. జిల్లాలో ఎవరైనా అక్రమ గంజాయి రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతితో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోలీసు క్రీడల్లో వనపర్తి పోలీసుల సత్తా!

### 12 పతకాలతో విశిష్ట ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

### విజేతలను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



ంవనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 10 (విజన్ ఆంధ్ర )రాష్ట్ర స్థాయిలో జరిగిన ప్రతిష్ఠాత్మక క్రీడల్లో వనపర్తి జిల్లాకు చెందిన పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో మొత్తం 12 పతకాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచారని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కొనియాడారు. ంహైదరాబాద్ మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో జూలై 7 నుండి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026లో వనపర్తి జిల్లా నుంచి 18 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన ఈ జట్టు వివిధ క్రీడా విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించింది.ంశుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పతకాలు సాధించిన విజేతలను ఎస్పీ సునిత రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. జాతీయ స్థాయిలోనూ రాణించాలి: ఎస్పీ సునిత రెడ్డి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు విధుల్లో సమర్థతను చాటుకుంటూనే, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.ం"శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, అంకితభావం కలిగిన పోలీసు బలగమే సమాజానికి మరింత సమర్థవంతమైన సేవలను అందించగలదు. ఈ విజయాలు జిల్లా పోలీసుశాఖకు మంచి గుర్తింపును తీసుకురావడంతో పాటు ఇతర సిబ్బందికి సైతం స్ఫూర్తిగా నిలుస్తాయి. ఇదే విజయోత్సాహంతో జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి తెలంగాణ పోలీసు శాఖకు, వనపర్తి జిల్లాకు మరిన్ని విజయాలు తీసుకురావాలి.ంక్రీడాకారులందరూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ంఈ సన్మాన కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పతక విజేతలైన పోలీసు క్రీడాకారులు మరియు జిల్లా పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 10 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని. ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని. అలాగే ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ..బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు. ప్రధానంగా బి ఎల్ ఓ, లు ఎవరైనా అందుబాటు లో లేకపోతే తిరిగి మళ్ళీ వారిని చేరుకునే ప్రయత్నం చేయడం లేదు అని,ఓటు ప్రతి ఒక్కరి పౌరుహక్కని ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని ఇవన్నీ కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించడం



జరిగింది. ఏమైనా ఇబ్బంది ఉన్నయెడల ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం మెంబెర్ షిప్ ఇన్ ఛార్జ్ గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు ,సబియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 10 (విజన్ ఆంధ్ర)ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శుక్రవారం తహసీల్దార్లు, ఫీఋూలు, మండల అధికారులు, దీూలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పూర్తికి కేవలం 15 రోజులు మాత్రమే ఉన్నాయని, ఇప్పటివరకు 24% మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ వేగాన్ని పెంచి ప్రతిరోజూ లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 3 వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, ఊ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది దీూలకు సహకరించాలని కోరారు. ప్రతిరోజూ 100 ఫారాలు డిజిటలైజ్ చేయాలని, 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు.ప్రతి ఊలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు సహాయం అందించాలని, రానున్న 15 రోజులు ూ×= పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని, సెలవులు మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే స్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పి సీఈఓ యాదయ్య, =ఋూ సుబ్రహ్మణ్యం, ఐ=ఋూ ఉమాదేవి, తహసీల్దార్లు, ఫీఋూలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ పవన్ కుమార్ శర్మ




నారాయణపేట, జూలై 10 (విజన్ ఆంధ్ర) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుంచి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారద ర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ భారత ఎన్ని కల కమీషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, గతంలో కూడా 2002, లో ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో ప్రతీ బిఎల్ ఓ రోజూ 100 మంది ఓటర్ల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ తహాసిల్దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ ఫణి రాజ్, ఎన్నికల విభాగం అధికారిని జయసుధ పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణుల హక్కుల కోసం ఉద్యమాలు చేపడతాం

ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధినాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం, వృత్తిపై పూర్తి హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఆహ్వాన కమిటీ ప్రకటించింది. శుక్రవారం లీలాగార్డెన్‌లో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ, తరతరాలుగా క్షౌర వృత్తిని నమ్ముకున్న నాయి బ్రాహ్మణులను ఆ వృత్తికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. దేవాలయాలు, జాతరలలో తలనీలాల సేకరణ హక్కులు పూర్తిగా నాయి బ్రాహ్మణులకే దక్కాలని, బీసీ-ఎ జాబితాలోకి ముదిరాజులను చేర్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.దేవాదాయ శాఖ, ఇతర కులాల వారి జోక్యంతో వృత్తి ద్వారా వచ్చే ఆదాయం నాయి బ్రాహ్మణులకు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిపై పూర్తి హక్కులు వచ్చే వరకు పోరాటం చేస్తామని, వృత్తిదారులను చైతన్యం చేసేందుకు త్వరలో జిల్లా మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో చెన్న కుమార్, శరభంధం, బద్దెల సత్యనారాయణ, మద్దూరు రాజు, ఉద్యమారి సంతోష్, కోడెపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## 18వ వార్డు కౌన్సిలర్ అనూష సాగర్ పిలుపు

### సమగ్ర సవరణలో పాల్గొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలి



ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధి ఓటు హక్కు యొక్క ప్రత్యేకతను గుర్తించి ప్రజలందరూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని 18వ వార్డు కౌన్సిలర్ అనూష సాగర్ పిలుపునిచ్చారు.శుక్రవారం 18వ వార్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని అన్నారు. ఓటు హక్కు లేకుంటే ప్రభుత్వ పథకాలకు, అభివృద్ధికి దూరమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చే బీఎల్ఓ లకు సహకరించి ఎన్యుమరేషన్ ఫారం నింపాలని కోరారు.“ప్రతి ఒక్కరూ ఈ ‘సర్‘ ప్రక్రియలో పాల్గొని తమ ఓటును దక్కించుకోవాలి. మీ ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆలస్యం చేయకుండా 24వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయండి“ అని కౌన్సిలర్ అనూష సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## “ప్రజలు పంచాంగ శాస్త్రాన్ని నమ్మాలి అదే మానవ మనుగడకు మార్గం“

### శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి



ములుగు జూలై 10;విజన్ ఆంధ్ర ప్రతినిధిమానవ జీవితం సజావుగా సాగాలంటే పంచాంగ శాస్త్రాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి ఆచరించాలని శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతిలిఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి పంచాంగం వెన్నెముక లాంటిదని స్వామీజీ అన్నారు. వేల సంవత్సరాలుగా మన ఋషులు ఖగోళ పరిశోధనల ద్వారా రూపొందించిన ఈ శాస్త్రం కేవలం నమ్మకం మాత్రమే కాదు, అది కాలగణనకు, జీవన క్రమానికి శాస్త్రీయ ఆధారం అని తెలిపారు. సూర్య, చంద్ర గమనాలు, తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం వీటి సమన్వయంతో రూపొందే పంచాంగం మన దైనందిన జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని వివరించారు.నేటి ఆధునిక సమాజంలో సాంకేతికత పేరుతో మనం మన మూలాలను మరిచిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, వివాహం, గృహప్రవేశం, వ్యాపారం ఇలా ఏ శుభకార్యం చేసినా మంచి ముహూర్తం చూడడం వల్ల మనసుకు ప్రశాంతతతో పాటు ఆ పనిలో విజయం లభిస్తుందని స్వామీజీ అన్నారు. పంచాంగంలో చెప్పిన ఉపవాస దీక్షలు, పర్వదినాలు మన శరీర ఆరోగ్యానికి, ప్రకృతితో సమతుల్యతకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.మానవ మనుగడకు శాస్త్రం ఎంతో ముఖ్యం. పూర్వీకులు అందించిన ఈ గొప్ప జ్ఞాన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి అన్నారు. యువత ప్రతిరోజు పంచాంగం చదివి, దానిలోని సూచనలు పాటించడం ద్వారా క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు.

## “వేగం కాదు... ప్రాణమే ముఖ్యం“ - డి.ఎస్.పి ములుగు

### జవహర్ నగర్ టోల్ ప్లాజా “ అరైవ్ అలైవ్ “అవగాహన కార్యక్రమం



ములుగు జూలై10 ;విజన్ ఆంధ్ర ప్రతినిధిరోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రాణ నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా డీఎస్పీ ములుగు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం“ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ , సూచనలు , జిల్లా ఎస్పీ, ములుగు ఆదేశాల మేరకు ఈరోజు వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ములుగు, సీఐ ములుగు, ఎస్ఐ వెంకటాపూర్ పాల్గొని వాహనదారులకు నేరుగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ములుగు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమేనని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ×ూ× ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారందరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడటం వంటి నిబంధనల ఉల్లంఘనలు ప్రాణాలకు ముప్పు తెస్తాయని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలి, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించరాదు, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు, పాదచారులు జీబ్రా క్రాసింగ్ వినియోగించాలని డీఎస్పీ కోరారు. వాహనం నడిపే ముందు బ్రేకులు, లైట్లు సరిగా ఉన్నాయో తనిఖీ చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వస్తున్న ద్విచక్ర వాహనదారులను డీఎస్పీ ములుగు స్వయంగా శాలువాతో సన్మానించి అభినందించారు. “సురక్షితంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండి అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం నింపారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది సీఐ సురేష్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తదితరులు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వకపోతే ఓటు పేరు తొలగింపు

### జూలై 24 లోపు తప్పనిసరిగా అందజేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరిక



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 10 (విజన్ ఆంధ్ర)మా పేరు ఇప్పటికే ఓటరు జాబితాలో ఉంది కదా“ అనే ధీమాతో ఉండవద్దని, ఎన్యూమరేషన్ ఫారం పూరించి జూలై 24 లోపు తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సెక్రెటరీ పవన్ కుమార్ శర్మ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణలో ూ×= ప్రక్రియ గడువు జూలై 24 వరకు ఉందని, ఇప్పటివరకు రాష్ట్రంలో 21.94% మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన 14 రోజుల్లో రోజుకు కనీసం 6% చొప్పున పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. వనపర్తి జిల్లాలో 22.01% మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయ్యిందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నెమ్మదిగా సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ూ×= అంటే కొత్తగా ఓటరు జాబితా తయారీ అని, ఇంతకు ముందున్న జాబితా పూర్తిగా రద్దై కొత్త జాబితా వస్తుందని స్పష్టం చేశారు. అందుకే ప్రతి ఓటరు దీూల ద్వారా ఇచ్చిన ఫారాలను పూరించి వెంటనే తిరిగి ఇవ్వాలని కోరారు. డిజిటలైజేషన్ వేగవంతం చేసేందుకు ప్రతి దీూకు ముగ్గురు వాలంటీర్లను నియమిస్తున్నామని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఒక్కో దీూ రోజుకు కనీసం 100 ఫారాలు డిజిటలైజ్ చేయాలన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అవీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారి నవీన్ కుమార్, రాష్ట్ర జజుూ సుదర్శన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, =ఋూ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 10 (విజన్ ఆంధ్ర)గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి, గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, మంజూరైన పనులను ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఊ యాప్‌లో ప్రొఫైల్స్ అప్డేట్ చేసి ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, తడి-పొడి చెత్త, ప్లాస్టిక్ వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి పంచాయతీ స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి ఆదాయం పెంచుకోవాలన్నారు. ఎదీ+=వీ పథకం కింద జాబ్‌కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి పని దినాలు కల్పించాలని, సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ూ×= ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడం, ఆన్‌లైన్ చేయడాన్ని వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ యాదయ్య, ఐ=ఋూ ఉమాదేవి, =ఋూ సుబ్రహ్మణ్యం, ఋూ రఘునాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, ట్రైనీ ఐజ శ్రావ్య, ఫీఋూలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా గుండా మల్లయ్య గుప్తాప్రమాణ స్వీకారం

మల్కాజిగిరి, జూలై 10, (విజన్ ఆంధ్ర): ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక కార్యకర్త గుండ మల్లయ్య గుప్తా నియమితులైనారు. ఆయన ప్రమాణ స్వీకారం సందర్భంగా బాలాజీ టెంపుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ సాయి అన్నపూర్ణ ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రం షిరిడి తులసి భవన్ పీఆర్ఓ,కాసం వెంకట హరి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాచం వెంకట హరి మాట్లాడుతూ.. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుండ మల్లయ్య గుప్తాను ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయ అభివృద్ధి కోసం మల్లయ్య గుప్తా అంకితభావంతో తన సేవలను కొనసాగిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మల్లయ్య గుప్తా నాయకత్వంలో యాదగిరిగుట్ట క్షేత్రం మరింతగా అభివృద్ధి చెందాలని, స్వామివారి కృపతో ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు లభించాలని కాసం వెంకట హరి ఆకాంక్షించారు

## డ్రైడేను ప్రజల భాగస్వామ్యంతో పక్కాగా నిర్వహించాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 10 (విజన్ ఆంధ్ర) వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.శుక్రవారం వనపర్తి పట్టణంలోని 26వ వార్డు టీచర్స్ కాలనీలో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి దోమల నివారణ, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఫీవర్ సర్వేలను వేగంగా నిర్వహించి జ్వర లక్షణాలున్న వారికి వెంటనే వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, కాలనీల్లో పారిశుద్ధ్యం, చెత్త తొలగింపు, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని,డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ నివారణకు యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం అక్కడే ఎస్ ఐఆర్ కార్యక్రమంలిపై బూత్ లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఓటరు నమోదు, మరణించిన ఓటర్ల తొలగింపు పకడ్బందీగా చేయాలని, ఫారం పూరించడం రాని వారికి సహాయం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డీ.ఎల్.ఫ్. ప్రాంతంలో ఆక్రమణల తొలగింపు డ్రైవ్

### జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్



శేరిలింగంపల్లి.జూలై 10: (విజన్ ఆంధ్ర)డి. ఎల్ .ఫ్ ప్రాంతంలో ప్రజలకు సంబంధించిన ఖాళీ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు మరియు పాదచారులకు, వాహనదారులకు సజావుగా రాకపోకలు ఉండేందుకు ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించబడిందిరోడ్లు మరియు ఫుట్‌పాత్‌లపై అక్రమంగా నిర్మించిన కట్టడాలు మరియు అడ్డంకులను తొలగించడం ద్వారా ప్రజల సౌకర్యం మెరుగుపరచబడింది.పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు అడ్డంకులు లేని ప్రజా ప్రదేశాలను నిర్వహించడానికి, పౌర నిబంధనలకు కట్టుబడి ఉండేందుకు మా నిబద్ధతను ఈ డ్రైవ్ మరోసారి తెలియజేస్తుంది.ప్రజా స్థలాలు అందరివీ వాటిని ఆక్రమణలు లేకుండా ఉంచడానికి కలిసి పని చేద్దాం.జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ శేరిలింగంపల్లి జోన్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

## అలరించిన “సంక్షేమ గీతాలు“, “కుటుంబ విధ్వంసం“ నాటక







తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాకళ రూపల ప్రదర్శనోత్సవంలో భాగంగా 100వ రోజున రవీంద్రభారతి లోని ‘పాల్కూరికి సోమన్న మూల‘ వేదికపై కళాకారుల మువ్వల సవ్వడితో చైతన్య గీతాలు మారుర్మోగాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, సామాజిక అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో మధురంగా పాటల రూపంలో ఆలపించిన వివరించి ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. అలాగే,ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలి, మానవీయ విలువల క్షీణత, చెడు వ్యసనాల వల్ల కుటుంబాలు ఎలా విచ్ఛిన్నమవుతున్నాయో కళ్లకు కట్టినట్లు ‘కుటుంబ విధ్వంసం’ నాటికను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్. ఏనుగు నర్సింహా రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను అభినందించి ఘనంగా సత్కరించ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకుడు పి.నర్సింలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. విజయ్ కుమార్, సాంస్కృతిక సలహా మండలి సభ్యులు, ముచర్ల దినకర్, పల్లె నర్సింహా, కవి యాకుబ్ హాజరై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను, నాటికలో నటించిన కళాకారుల ప్రతిభను ప్రశంశించారు. కార్యక్రమాన్ని సమన్వయవి చేస్తూ శ్రీనివాస రాజు చక్కటి వ్యాఖ్యానాన్ని అందించారు

# విస్కాస్ 'ఇండియన్ ఫిష్ రేంజ్' క్యాట్ ఫుడ్ విడుదల




హైదరాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర) : పిల్లుల ఆహార బ్రాండ్ విస్కాస్ భారతీయ అభిరుచులకు అనుగుణంగా రోహు, కట్ల చేపల రుచులతో రూపొందించిన 'ఇండియన్ ఫిష్ రేంజ్' క్యాట్ ఫుడ్‌ను విడుదల చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్స్ పెట్ న్యూట్రిషన్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అయేషా హుడా, 22 ఫీట్ ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ శ్యామ్ నాయర్ తోకలసి వారు మాట్లాడుతూ ఓంనికామ్ అడ్వర్టిసింగ్ ఇండియాకు చెందిన 22ఫీట్ రూపొందించిన ఈ ఉత్పత్తి ప్రచారానికి బాలీవుడ్ నటి మృనాల్ ఠాకూర్ బ్రాండ్ అంబాసడర్‌గా వ్యవహరించారని తెలిపారు. ముంబై, కోల్‌కతాల్లో 'క్యాచ్ ఆఫ్ ది ఇయర్' పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భారత్‌లో పెట్ పేరెంట్స్‌కు సంపూర్ణ పోషకాహారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆసుపత్రులలో సమయ పాలన పాటించని డాక్టర్లు, ఇతర సిబ్బందిపై అందరిపై యాక్షన్ తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి కె.జిల్లా వైద్యాధికారికివైద్యాధికారికి ఆదేశాలు**

**- కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయగా సిబ్బంది గైరాజర్**



సిద్దిపేట జూలై 10 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలకొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి ఉదయం 9:58 నిమిషాలు అటెండర్ తప్ప మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు గైర్హాజరపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్నిప్రభుత్వఆసుపత్రులలో సమయ వేళలు పాటించని వైద్యులు మరియు కిందిస్థాయి సిబ్బంది అందరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు.గ్రామీణ నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయడం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిందని, ప్రతి ఒక్కరు ఓపికగా, రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**

గద్వాల జూలై 10 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి పర్యటనతో పాటు, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) పనులలో అధికారులు నిమగ్నమై ఉన్నందున ఈనెల 13వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని సూచించారు.

# ప్రాంతీయ పక్షపాతం తోనే సీతారామ ప్రాజెక్టు నీళ్లు మళ్లింపు.

**- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్.**



జూలూరుపాడు జూలై 11 (విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు స్థానిక మండల కేంద్రం లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి ఆధారం లేని ప్రాంతం, వర్షం పై ఆధారపడే ప్రాంతం ఎన్నో సంవత్సరాల నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయని ఆశతో ఎదురుచూసిన రైతులకు ఇంతవరకు చుక్క నీరు ఇవ్వలేదు, జూలూరుపాడు నుంచి ఏన్కూర్ నాగార్జునసాగర్ ఎడమకాలవకు గత సంవత్సరం ఎటువంటి పర్మిషన్ లేకుండా రెండు నెలలు కాలువకు నీళ్లు వదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా జూలూరుపాడు మండల రైతులకు నీళ్లు ఎందుకు ఇవ్వట్లేదు. జూలూరుపాడు మండలంలో రైతులు భూములు కోల్పోయి రైతుల సొంత భూముల నుంచి కాలువ నీళ్లు పోతుంటే నా పొలానికి నీళ్లు ఇవ్వట్లేదని కన్నీళ్లు పెడుతున్నారు. గత సంవత్సరం ఈ ప్రాంతవాసులు నీళ్లు ఇవ్వాలంటే మేము వెంటనే పిల్ల కాలువలు ఏర్పాటు చేసి మీ ప్రాంత వాసులకు నీళ్లు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే మంత్రి హామీ ఇచ్చారు. సంవత్సరం కావస్తున్న ఈ ప్రాంత వాసులకు నీళ్లు ఇవ్వలేదు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రాంతీయ పక్షపాతాన్ని చూపుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాది కొత్తగూడెం జిల్లాలో సీతారాం ప్రాజెక్టు నీళ్లు ఈ జిల్లా రైతులకు వ్యవసాయ అవసరాలను తీర్చి మిగులు జలాలు మాత్రమే ఇతర ప్రాంతాల తీసుకెళ్లాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్, మాజీ మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, నర్వనేని కృష్ణ, వెంకటేశ్వర్లు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సీఎం కావాలని పాదయాత్ర




నారాయణపేట, జూలై 10 (విజన్ ఆంధ్ర) : కెసిఆర్ వీరాభిమాని తెలంగాణ భవన్ వరకు కెసిఆర్ వీరాభిమాని వాహిద్ పాదయాత్రను చేపట్టారు.నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ కోరుతూ శుక్రవారం తెలంగాణ భవన్ వరకు పాదయాత్ర కు మాజీ జెడ్పిటిసి అంజలి రాములు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు చెన్నారెడ్డి సుదర్శన్ రెడ్డిలు జండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ వరకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వాహీద్ పాదయాత్ర చేపట్టడం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ఉండేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలతో పాటు రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలతో పాటు రైతుల పంట పొలాలకు కనీస మద్దతు ధర ఇవ్వడంలో కూడా విఫలమైందని వారు పేర్కొన్నారు రైతుల రుణమా ఫీని కూడా అరకొరగా చేపట్టడంతో రైతులు నిరాశలో ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న హయాంలో ఆయన చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే అని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కెసిఆర్ ని ముఖ్యమంత్రి కావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ పాదయాత్ర చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ వెంకటప్ప రాఘవేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ.. నారాయణ..!!

# విద్యా దేవాలయంలో 'బుక్స్' వ్యాపారం



**- సీక్రెట్ రూమ్‌లో 'ప్యాకింగ్' కూలీలుగా టీచర్లు**

**- పట్టుబడిన వారానికే బుక్స్ దందా రీ-స్టార్ట్**

**- ఎంఈవో హెచ్చరికలు తుస్.. కార్పొరేట్ దందా ఖాస్**

**- చట్టాలంటే లెక్కలేదు.. అధికారులంటే భయం లేదు**

**- ఏమి చేసినా చెల్లుతుందనే అహంకారం**

**- "ఆ"విద్యాసంస్థల అక్రమాలకు బ్రేకులు వేసేది ఎప్పుడు?**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 10 (విజన్ ఆంధ్ర):

*తెలుగు రాష్ట్రాల్లో విద్యా వ్యవస్థను శాసిస్తున్న "ఆ" విద్యాసంస్థల పుస్తకాల దందా ఇప్పుడు పరాకాష్టకు చేరింది. చదువుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో పిండేయడమే కాకుండా, పుస్తకాలు, యూనిఫారాల పేరుతో అడ్డగోలు దోపిడీకి తెరలేపారు. "ఏమి చేసినా.... ఎలా చేసినా..... మా వ్యాపారం ఆగదు" అన్నట్టుగా సాగుతోంది వీరి వ్యవహారం.*



టీచర్లతో కూలీ పనులా?! గురు స్థానానికి ఇంతటి అవమానమా? సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండాల్సిన ఉపాధ్యాయులను ఈ కార్పొరేట్ యాజమాన్యం ఏ స్థాయికి దిగజార్చిందో చూస్తే గుండె తరుక్కుపోతుంది. విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన టీచర్లను.. గోదావరిఖని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల దగ్గరలోని ఒక అపార్ట్‌మెంట్‌లో బంధించి మరీ పుస్తకాలు ప్యాక్ చేయిస్తున్నారు. అవును, ఇది అక్షరాలా నిజం! ఒక రహస్య అపార్ట్‌మెంట్‌ను అడ్డాగా మార్చుకుని, ఉపాధ్యాయులను క్లాస్ రూమ్‌ల నుంచి లాక్కొచ్చి, అక్కడ బుక్స్ ప్యాకింగ్ పనుల్లో పెట్టారు. సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన గురువులను ఇలా లేబర్లకంటే హీనంగా మార్చడం ఏ రకమైన విద్యా విధానం? ఈ దృశ్యాలు చూశాకైనా తల్లిదండ్రుల కళ్లు తెరవవా?

**ఎంఈవో హెచ్చరికలు తుస్.. కార్పొరేట్ దందా ఖాస్**

గతంలో ఈ దందాపై ఫిర్యాదులు రావడంతో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కానీ, విచిత్రం ఏమిటంటే... పట్టుబడిన వారం రోజులకే మళ్లీ అదే దందా, మరొక అపార్ట్‌మెంట్‌లో యథేచ్ఛగా ప్రారంభమైంది. ఇక్కడ సామాన్యుడికి వచ్చే అనుమానం ఒక్కటే... అసలు క్షేత్రస్థాయిలో ఉన్న మండల విద్యాధికారుల (ఎంఈవో) చర్యలు సరిపోవడం లేదా? లేక అధికారుల చర్యలు కేవలం కంటితుడుపు కోసమేనా? ఒకసారి పట్టుబడిన తర్వాత కూడా అంత ధైర్యంగా మళ్లీ అదే తప్పు చేస్తున్నారంటే, అధికారుల హెచ్చరికలను వీరు ఎంత తేలిగ్గా తీసుకుంటున్నారో అర్థమవుతోంది. చట్టాలు, నిబంధనలు కేవలం పేదవాడి కోసమేనా? ఈ కార్పొరేట్ తిమింగలాలను తాకే ధైర్యం ఇక్కడి వ్యవస్థకు లేదా?

**ఇంతకూ... వీరి బలం ఏమిటి?**

వ్యవస్థలను మేనేజ్ చేయగల ధన బలమా? లేక వెనుక ఉండి నడిపించే రాజకీయ బలమా? ఏ తప్పు చేసినా చెల్లుతుందనే అహంకారం ఎక్కడిది? ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు మారుతున్నా వీరి దోపిడీ సామ్రాజ్యం మాత్రం చెక్కుచెదరకుండా సాగిపోతోంది.

**నిలదీయాల్సిన సమయం వచ్చింది**

లక్షలు పోసి చదివిస్తున్న తల్లిదండ్రులారా... ఆలోచించండి! మీ పిల్లలకు విద్యను అందిస్తున్నారా, లేక ఒక పెద్ద వ్యాపార సామ్రాజ్యానికి పెట్టుబడిగా మారుస్తున్నారా? గురువులను గౌరవించలేని ఈ విద్యాసంస్థలు, మీ పిల్లలకు సంస్కారాన్ని ఎలా నేర్పుతాయి? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ అక్రమ పుస్తకాల దందాపై శాశ్వత చర్యలు తీసుకోకపోతే, విద్యా వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ మాయాజాలంలో సమాధి కావడం ఖాయం.




# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట జూలై 10 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ( ఏ హెచ్ టి యు ) సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, పార్కులు, ప్రజా ప్రదేశాలు, గ్రామాలు, కాలనీలు, కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలపై జరిగే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో స్వీకరించి, విచారణ చేపట్టి నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మైనర్ బాలికలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా, సోషల్ మీడియా ద్వారా అసభ్య సందేశాలు పంపినా, ఫోటోలు లేదా వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేసినా, వెంటాడినా సంబంధిత నిందితులపై పోక్సో ( పి ఓ సి ఎస్ ఓ) చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను నిర్లక్ష్యంగా పంపవద్దని, అనుమానాస్పద లింకులు లేదా ఖాతాలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు, బాలికలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో షీ టీమ్ ఫోన్ నంబర్ 8712670398 లేదా డయల్100కు సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నాగర్ దొడ్డి ఆర్ & ఆర్ సెంటర్ లో వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ధరూర్ జులై 10 (విజన్ ఆంధ్ర ) : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలో నాగర్ దొడ్డి ఆర్ & ఆర్ సెంటర్ గ్రామంలో నూతన వాటర్ ట్యాంక్ ను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.నూతన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే ప్రారంభించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ దొడ్డి ఆర్ & ఆర్ సెంటర్ గ్రామంలో నిర్మాణం కావడం జరిగిందని, మౌలిక సదుపాయాలు భాగంగా గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించుటకు 90 లీటర్ల వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు సౌకర్యం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.భవిష్యత్తులో గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామము ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్ది విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి భీమిరెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, బషీర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యం

**- వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా**

**- జెడ్పీ చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడపఅన్నమయ్య ఉమ్మడి జిల్లాల జెడ్పీ సర్వసభ్య సమావేశం**




కడప,జూలై 10 (విజన్ ఆంధ్ర)ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మన్ ఎం. రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, రాజంపేట, ప్రొద్దుటూరు,బద్వేలు ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, డా. సుధా, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉమ్మడి జిల్లాల జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, వ్యవసాయం, తాగునీరు, రహదారులు, వైద్యం, సంక్షేమ రంగాల్లో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, తాగునీటి అవసరాలకు ఆటంకాలు కలగకుండా ప్రత్యామ్నాయ సాగు విధానాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని చాలా మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితి అనుకూలంగా ఉందని, మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా అన్ని రకాల పంటలకు సబ్సిడీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందజేస్తూ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఉపాధి హామీ పథకాల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను కూడా దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ప్రజల ఆరోగ్య భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కోవిడ్ నియంత్రణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ వైద్య ఆరోగ్యశాఖ ప్రామాణిక విధానాల ప్రకారం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణతో పాటు వైద్య సిబ్బంది కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించి సమస్యలు లేని జిల్లాగా వైఎస్ఆర్ కడపను తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు.ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను కూడా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విజయవంతమైన అమలులో గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తదుపరి సమావేశం నాటికి సాధ్యమైనంత మేర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ వైఎస్ఆర్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆమె పిలుపునిచ్చారు.అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు రాజంపేట పట్టణ నడిబొడ్డున ఉన్న కొన్ని సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని, సబ్-రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆరోపిస్తూ.దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న సెయిల్ సోలార్ పార్కు కోసం రైతుల నుంచి లీజు పద్ధతిలో భూములు తీసుకున్నారని, రైతులకు అన్యాయం జరిగేలా కంపెనీ వ్యవహరిస్తోందని.దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రొద్దుటూరు, వేంపల్లి తదితర మండలాల్లో అనేక అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని, ఉన్న కేంద్రాలకు కూడా ప్రహరీ గోడలు లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ప్రతిపాదనలు పంపినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని, వెంటనే చర్యలు చేపట్టాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, వేంపల్లి జెడ్పీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కోరారు. జిల్లాలోని ఆయకట్టు ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు ప్రత్యేక సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పరిస్థితులను జిల్లా అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని, వారి జీవనోపాధిని మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని పలువురు ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద రైతులకు వర్తించే బీమా విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, పంట నష్టాల అంచనా ప్రక్రియ కూడా పూర్తిగా పారదర్శకంగా ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి సభాముఖంగా కోరారు.గతంలో ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మళ్లీ జిల్లాలోనూ కొత్త కేసుల రూపంలో కనిపిస్తున్న నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కోరారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బద్వేలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే వైద్యుల నియామకం చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధా సభ దృష్టికి తీసుకువచ్చారు.రోడ్డు విస్తరణ పనుల కారణంగా అనేక గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, రోడ్లుభవనాల శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని.. వెంటనే పైప్‌లైన్ల పునరుద్ధరణ పనులు చేపట్టాలని పలువురు జెడ్పీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వేంపల్లిచాగలమర్రి జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు భూసేకరణ పరిహారం ఇంకా అందలేదని, అవార్డులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సభాముఖంగా కోరారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# సి పి ఎస్ జన జాగరణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎం ఈ ఓ జంకిలాల్



జూలూరుపాడు జులై 11 (విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు మండలం స్థానిక పడమట నర్సాపురం హై స్కూల్ నందు జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారి జుంకీ లాల్ చేతుల మీదుగా సిపిఎస్ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ జనజాగరణ గోడ పత్రిక ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీ ఎస్ జూలూరుపాడు మండల అధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వెంటనే సీ పి ఎస్ రద్దుకు కార్యాచరణ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి న్యాయం చేయాలనికోరారు.. ఈ కార్యక్రమంలో పి ఆర్ టీ యూ టీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ హెచ్ ప్రభాకర్ రావు , జూలూరుపాడు మండలం అధ్యక్షుడు బొబ్బిల్లపాటి పుల్లారావు , స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య , వెంకట రమణ , కృష్ణ కుమారి , చంద్రశేఖర్ , రాందాస్ , సుధాకర్ రెడ్డి , అనిల్కుమార్ , కృష్ణ , సిపిఎస్ నాయకులు దేవేందర్ , హనుమ , కిరణ్, మంగీలాల్ పాల్గొన్నారు..

## రీఫా-ఎ-ఆమ్ హైస్కూల్ నూతన భవనం ప్రారంభం



హైదరాబాద్, జూలై 10 (విజన్ ఆంధ్ర) : హరిబోలిలోని రిఫా-ఏ-ఆమ్ హై స్కూల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నూతనంగా నిర్మించిన భవనాన్ని తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 1895లో స్థాపితమైన ఈ పాఠశాల 131 ఏళ్ల చరిత్ర కలిగిందని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టేందుకు కృషి చేసిన కరస్పాండెంట్, కార్యదర్శి ఎస్.పుల్లారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, రాజిరెడ్డి తదితరులు పుల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.నరేందర్ యాదవ్, డా.ఆర్.వి.రామారావు, కే.నీరజ, ఎం.విద్యావతి, జి.వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 ( విజన్ ఆంధ్ర ) : ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరించారు. శుక్రవారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో జూలై 20 లోపు డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికీ 15 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా 15 శాతం డిజిటలైజేషన్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 100 మంది ఓటర్లను డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ముందస్తుగా టామ్ టామ్ ద్వారా , చెత్త సేకరించే వాహనాల ద్వారా సమాచారాన్ని అందించి ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లను జిల్లా అధికారులు సందర్శించి సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఐకెపి ఎపిఎం, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏ, రిసోర్స్ పర్సన్ ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. శని, ఆదివారాల్లో పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. 13వ తేదీ ఉదయంలోపు 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు అధికారులు సెలవుల్లో వెళ్ళడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పి సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, మెప్మా పీడీ రవికుమార్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, డిడబ్ల్యూఓ కాంతారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు టాస్క్ ఉచిత శిక్షణ..

**- జూలై 15లోపు దరఖాస్తులు,100 మందికే అవకాశం..**

**- శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు - కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-10(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ, ప్లేస్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 15లోపు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బీటెక్, డిప్లొమా, పీజీ పూర్తి చేసిన వారు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎంఎస్ ఎక్సెల్, అడ్వాన్స్డ్ ఎక్సెల్, పవర్ బీఐ, పైథాన్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై అనుభవజ్ఞులైన శిక్షకులు శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్తో పాటు ప్లేస్మెంట్ సహాయం కూడా అందిస్తామని తెలిపారు. శిక్షణ పూర్తిగా ఉచితమేనని, అయితే రిజిస్ట్రేషన్ కోసం ఒక్కసారి మాత్రమే రూ.600 చెల్లించాల్సి ఉంటుందని, దీనికి మించి ఎలాంటి ఫీజులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవలం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులకు హాజరు తప్పనిసరి అని తెలిపారు. ఆసక్తి గల వారు పెద్దపల్లిలోని టాస్క ప్రాంతీయ కేంద్రంలో జూలై 15లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9059506807 నంబర్ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్యే నాయిని ని మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ డీఎంహెచ్వో..



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 10 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా (డీఎంహెచ్వో) ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డా. అప్పయ్య , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డా. అప్పయ్య ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి వెంకటేశ్వర ప్రతిమను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై వారు చర్చించారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో విజయవంతంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు డీఎంహెచ్వో డా. అప్పయ్య గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## వర్షాలు లేవు, రైతన్నల కన్నీళ్లు

# ఎల్ నినో

## ప్రతాపం మొదలైంది..

**- తెలంగాణలో జూలై 10 నుండి 15 వరకు తీవ్ర ఎండలు...**

**- 35శీ నుండి 40శీ డిగ్రీలు - వర్షాభావంతో రైతన్నల కన్నీళ్లు...**

**- ఈ యాడది వర్షాల కోసం రైతులు ఎదురుచూపు..**



**ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 11 (విజన్ ఆంధ్ర)**

ప్రపంచ వాతావరణాన్ని శాసించే సూపర్ ఎల్ నినో తన ప్రతాపాన్ని చూపిస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలో సముద్రపు నీరు అసాధారణంగా వేడెక్కడంతో భారత్తో సహా ప్రపంచవ్యాప్తంగా వాతావరణం తారుమారైంది.దీని ప్రత్యక్ష ప్రభావం పాలమూరు పొలాల నుండి కాశ్మీర్ కొండల వరకు కనిపిస్తుంది. తెలంగాణలో వర్షాలపై, కాశ్మీర్లోని అమర్నాథ్ యాత్రపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది.

**ఎల్ నినో అంటే ఏంటి?**

పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరం దగ్గర సముద్రపు నీరు 0.5శీజ కంటే ఎక్కువ 5 నెలల పాటు వేడెక్కడాన్నే లిఎల్ నినోలి అంటారు. సాధారణంగా చల్లగా ఉండాల్సిన ఆ ప్రాంతం ఈసారి విపరీతంగా వేడెక్కింది. దీన్నే శాస్త్రవేత్తలు లి"సూపర్ ఎల్ నినో"లి అని పిలుస్తున్నారు. 2015-16 తర్వాత ఇంత తీవ్రమైన ఎల్ నినో ఇప్పుడే వచ్చింది.ఈ వేడి నీటి ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ మారుతోంది. ఫలితంగా కొన్ని చోట్ల వరదలు, కొన్ని చోట్ల కరువు వస్తున్నాయి.

**ఎల్ నినో దెబ్బ - తెలంగాణలో వర్షాల ప్రభావం...**

ఎల్ నినో వచ్చిన సంవత్సరాల్లో భారత్లో నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయని వాతావరణ శాఖ చరిత్ర చెప్తోంది. ఈసారి కూడా అదే జరిగింది. జూన్ నెలలో తెలంగాణలో సగటు కంటే 30% తక్కువ వర్షాలు పడ్డాయి. జూలై మొదటి వారం కూడా నిరాశపరిచింది. వాతావరణ శాఖ ప్రకారం



జూలై 10 నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 35శీ నుండి 40శీ డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, నాగర్కర్నూల్, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాల్లో 42 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతుంది.

**రైతన్నల ఆందోళన..**

"జూలై నాటికే పొలాల్లో గుట్కలు కొట్టి యూరియా చల్లాల్సిన టైం.కానీ ఇప్పటికి సరిగ్గా వర్షాలు లేక పొలాల్లో వేసిన పంట మొలకలు రాక, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ యాడది అనుకునేంత వర్షాలు పడతాయా లేదా అనే ఆలోచనలో రైతాంగం పడింది. ఒక్క వాన చుక్క లేక,ఎరువు వేస్తే ఎండకు ఆవిరైపోతుంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఇది కీలక సమయం అని వాపోతున్నారు.. వాతావరణ శాఖ ప్రకారం జూలై 16 తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడితేనే మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతుంది.

**ఎల్ నినో ప్రభావం - అమర్నాథ్ మంచు శివలింగం కరిగింది**

ఎల్ నినో ప్రభావం కేవలం భారత్కే పరిమితం



కాలేదు. హిమాలయాల్లో కూడా దాని ప్రతాపం కనిపించింది. జమ్మూకశ్మీర్లోని పవిత్ర అమర్నాథ్ గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగం ఈసారి అసాధారణంగా త్వరగా కరిగిపోయింది. సాధారణంగా ఆగస్టు మధ్య వరకు 10-12 అడుగుల ఎత్తు ఉండే ఆ లింగం, ఈసారి జూలై మొదటి వారంలోనే 3 అడుగులకు పడిపోయింది.

**కారణం ఏంటి?**

వాతావరణ నిపుణుల ప్రకారం ఎల్ నినో వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగడమే దీనికి ప్రధాన కారణం అని..హిమాలయాల్లో సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో మంచు వేగంగా కరిగిపోతోంది అని అన్నారు. దీంతో యాత్రికుల సంఖ్యపై కూడా ప్రభావం పడింది. "ప్రకృతి మీద మనిషి చేస్తున్న దాడికి ఇది ఒక నిదర్శనం" అని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఎన్ నినో బారిన పడి అతలాకుతలం అయ్యాయని అన్నారు.

**నిపుణుల హెచ్చరిక**

"ఎల్ నినో అంటే ఇది ప్రకృతి ఇచ్చే హెచ్చరిక. గ్లోబల్ వార్మింగ్, అడవుల నరికివేత వల్ల ఇలాంటి తీవ్ర వాతావరణాలు ఇకపై తరచుగా వస్తాయి. మనం ఇప్పటి నుండే నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలి" అని IMD సీనియర్ శాస్త్రవేత్త హెచ్చరించారు. ఎల్ నినో అనే ఒక చిన్న వాతావరణ మార్పు... తెలంగాణ రైతు పొలాన్ని ఎండబెడుతోంది. కాశ్మీర్లోని మంచు శివలింగాన్ని కరిగిస్తోంది. ప్రకృతితో మనం ఆడుకుంటే, ప్రకృతి మనతో ఇలాగే ఆడుతుంది.

## శాస్త్రీయ కంప్యూటింగ్, విజువలైజేషన్పై అంతర్జాతీయ సదస్సు కాసిజేవీఆర్ 2026కు నిట్ వరంగల్లో శ్రీకారం

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 10 ( విజన్ ఆంధ్ర ) : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జూలై 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న "నాలెడ్జ్ అండ్ అడ్వాన్సెస్ ఇన్ సైంటిఫిక్ కంప్యూటింగ్ జాయింట్లీ విత్ విజువలైజేషన్ ఫర్ రియల్-వరల్డ్ అప్లికేషన్స్ (కాసిజేవీఆర్ 2026)" అంతర్జాతీయ సదస్సు శుక్రవారం రామన్ హాల్లో ఘనంగా ప్రారంభమైంది.ఈ సదస్సుకు యూనివర్సిటీ ఆఫ్ ది వెస్ట్ ఇండీస్, సెయింట్ ఆగస్టిన్కు చెందిన ప్రొఫెసర్ & హెడ్ ప్రొఫెసర్ శ్రీధరరావు గుణకల ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఐఐటీ ఖరగ్పూర్కు చెందిన ప్రొఫెసర్ పి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఐఐటీ మద్రాస్కు చెందిన ప్రొఫెసర్ సన్యాసిరాజు వై.వి.ఎస్.ఎస్. అతిథులుగా పాల్గొన్నారు. నిట్ వరంగల్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి. ఉమామహేశ్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. గణితశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎస్. సెల్వరాజ్ అధ్యక్షత వహించి అతిథులు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. సదస్సు ఛైర్మన్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య కాసిజేవీఆర్ 2026 లక్ష్యాలను వివరించి, శాస్త్రీయ కంప్యూటింగ్, గణిత నమూనాలు, విజువలైజేషన్ రంగాల్లో సహకార పరిశోధనల అవసరాన్ని వివరించారు.ఈ సదస్సును ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్. కాశీ విశ్వనాథం మరియు ప్రొఫెసర్ జె.వి.



రమణమూర్తి పదవీ విరమణ సందర్భంగా వారు బోధన, పరిశోధన, విద్యా పరిపాలన రంగాల్లో అందించిన విశిష్ట సేవలను గౌరవిస్తూ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రొఫెసర్ ఎన్.వి. ఉమామహేశ్ శాస్త్రీయ కంప్యూటింగ్, విజువలైజేషన్ వంటి సమకాలీన అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించిన గణితశాస్త్ర విభాగాన్ని అభినందించారు. ప్రొఫెసర్ కాశీ విశ్వనాథం, ప్రొఫెసర్ రమణమూర్తిలు విద్యా రంగానికి, గణితశాస్త్ర విభాగానికి, నిట్ వరంగల్కు అందించిన విశేష సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా వారు ఆరోగ్యంగా, ఆనందంగా, విద్యా సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ శ్రీధరరావు గుణకల మాట్లాడుతూ, శాస్త్రీయ కంప్యూటింగ్ మరియు విజువలైజేషన్ ఆధునిక పరిశోధనలకు కీలక శక్తిగా మారాయని, సంక్లిష్టమైన శాస్త్రీయ మరియు సామాజిక సమస్యలకు డేటా ఆధారిత పరిష్కారాలను అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విజ్ఞాన మార్పిడి, సహకార పరిశోధనలకు నిట్ వరంగల్ వేదిక కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ చి. రామ్ రెడ్డి, ప్రొఫెసర్ కె. కళాధర్, ప్రొఫెసర్ జె. శ్రీనివాస్ సంయుక్త నిర్వాహక కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు. సదస్సులో ముఖ్యోపన్యాసాలు, ఆహ్వానిత ఉపన్యాసాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు నిర్వహించబడుతున్నాయి. శాస్త్రీయ కంప్యూటింగ్, సంఖ్యాత్మక పద్ధతులు, గణిత నమూనాలు, విజువలైజేషన్, అంతరశాఖ అనువర్తనాలపై తాజా పరిశోధనలను ఇందులో చర్చించనున్నారు. భారత్తో పాటు విదేశాల నుంచి ప్రముఖ విద్యా, పరిశోధనా సంస్థలకు చెందిన సుమారు 200 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. పరిశోధకులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థుల మధ్య పరస్పర విజ్ఞాన మార్పిడి ద్వారా శాస్త్రీయ కంప్యూటింగ్ మరియు విజువలైజేషన్ రంగాల్లో నూతన ఆవిష్కరణలు, సహకార పరిశోధనలకు ఈ సదస్సు దోహదపడనుంది.

## నాగోల్, బండ్లగూడ చెరువుల సుందరీకరణకు శ్రీకారం

**-ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్, జులై 10 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్, బండ్లగూడ చెరువులను ఆధునికరించడానికి శ్రీకారం చుడతామని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ , బండ్లగూడ చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో చెరువులు మురికి కూపాలుగా మారాయని ఆయన విమర్శించారు. చెరువుల సుందరీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో వ్యవహరిస్తుందని, అందులో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా హైడ్రాను తీసుకువచ్చిందన్నారు. వరదల



సమయంలో గత మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే పడవల్లో తిరిగి హడావుడి చేశారే తప్ప ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో చెరువులు, కుంటలు కబ్జాలకు గురవడమే కాకుండా మురికి కూపాలుగా మార్చారని పేర్కొన్నారు. బండ్లగూడ, నాగోల్ చెరువుల్లో మురుగునీటిని కలపడంతో దుర్వాసన, కలుషిత వాతావరణంతో ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. మురుగునీరు, వరదనీటి కాలువలు వేర్వేరుగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. బండ్లగూడ, నాగోల్ చెరువు సమస్యలను ఎంఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని, రెండు శాఖల సమన్వయంతో చెరువులను కబ్జాల నుంచి తొలగించి అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ బాధ్యతలు చూస్తున్నందున వారి దృష్టికి తీసుకెళ్లి సుందరీకరణ పనులు చేపడతామన్నారు. గత ప్రభుత్వం నగరంలోని నిధులన్నీ కాళేశ్వరానికి తరలించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడి నిధులను నగర అభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మధుయాష్కి అయ్యప్ప కాలనీలోనూ పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, వరద నీటితో పడుతున్న ఇబ్బందులను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు దారిపల్లి రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, శశిధర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు

**- హన్మకొండ లో వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో**

**- హన్మకొండ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 10 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, విద్య రంగాభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడం చేతగాక పోతే తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు.శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతం అయింది. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించగా,ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి.ఎల్.సి.ఇ. జంక్షన్ నుండి వందలాది మంది విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం



విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి,మర్కాజి స్కూల్ సెంటర్ లోని మెయిన్ రోడ్డు పై గంట సేపు రాస్తారోకో నిర్వహించగా పోలీసులు వచ్చి విద్యార్థి సంఘల నాయకులను అరెస్టు చేసి బలవంతంగా హనుమకొండ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా బాధ్యులు భాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు), మాస్ సావిత్రి (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్), మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు), రోహిత్ (ఎ.ఐ.ఎస్.బి), వెంకటేష్ (ఎ.ఐ.డి.ఎస్.ఓ) లు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, తక్షణమే పెండింగ్ లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్సుత్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బిసి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో అన్ని విద్యార్థి సంఘాలు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వంగేటి మోహన్,ఎ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు మిస్బా, తాజుద్దీన్, సమీర్,పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్, ఏ.ఐ.డి.ఎస్.ఓ. జిల్లా నాయకులు మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' 2కే ర్యాలీ

- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ, జూలై 10 : మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి అజీమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.

## గోపా మహావృక్షంగా ఎదగడంలో వంగా సుబ్బారావు గౌడ్ గారి పాత్ర చిరస్మరణీయం

- డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట అధ్యక్షులు, గోపా
- విలువల రాజకీయాలకు ప్రతీక వంగా సుబ్బారావు ఆయన ఆశయాలు చిరస్మరణీయం
- దశదిన కర్మ సందర్భంగా ఘన నివాళులర్పించిన డాక్టర్ బండి సాయన్న గౌడ్, ఇతరులు





మాజీ శాసనసభ్యులు, గౌడ్ సమాజ ప్రముఖ నాయకులు కీ.శే. వంగా సుబ్బారావు గారి దశదిన కర్మ సందర్భంగా నిర్వహించిన స్మారక కార్యక్రమంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవనే పరమావధిగా భావించి నిబద్ధత, నిజాయితీ, నిస్వార్థ సేవాభావం, నిరాడంబర జీవనశైలితో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అరుదైన నాయకుడు వంగా సుబ్బారావు గారని కొనియాడారు. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆవిర్భావం, సంస్థ విస్తరణ, బలోపేతంలో వంగా సుబ్బారావు గారు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని డాక్టర్ బండి సాయన్న గౌడ్ గుర్తు చేశారు. ఆయన దూరదృష్టి, అంకితభావం, సమాజం పట్ల ఉన్న అపారమైన ప్రేమ కారణంగానే నేడు గోపా మహావృక్షంగా ఎదిగి వేలాది మంది అధికారులను, ఉద్యోగులను, వృత్తి నిపుణులను ఏకం చేస్తూ గౌడ్ సమాజ అభ్యున్నతికి విశిష్ట సేవలు అందిస్తోందని అన్నారు. "వంగా సుబ్బారావు గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, ఆదర్శాలు, సమాజం పట్ల ఆయన చూపిన మార్గం ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. వారి సేవలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి" అని డాక్టర్ బండి సాయన్న గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, గోపా కార్యవర్గ సభ్యుడు కొత్త పుల్లయ్య గౌడ్, తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, ప్రధాన కార్యదర్శి మారకం లింగయ్య గౌడ్, బీజేపీ నాయకుడు వి.వి. రమేష్ గౌడ్, గోపా ఉపాధ్యక్షుడు డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ పర్సా రాంబాబు గౌడ్ తో పాటు పలువురు నాయకులు, గౌడ్ సమాజ ప్రముఖులు పాల్గొని వంగా సుబ్బారావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రైవేట్ పాఠశాలలపై బెదిరింపులు, బలవంతపు వసూళ్లను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటాం ఏఎస్పీ రవి మనోహరాచారి




తిరుపతి జూలై 10 : (విజన్ ఆంధ్ర) : తిరుపతి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులు, వివిధ సంఘాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అప్పుస్మా) తిరుపతి జిల్లా శాఖ ప్రతినిధులు తిరుపతి అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ) రవి మనోహరాచారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు కొందరు వ్యక్తులు విద్యార్థి సంఘాలు, సామాజిక సంఘాలు, కుల సంఘాల పేరుతో వెళ్లి విరాళాలు, సంక్షేమ నిధులు, ప్రకటనలు తదితర పేర్లతో బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే తప్పుడు ప్రచారం, నిరాధార ఫిర్యాదులు, ఆందోళనలు చేపడతామని బెదిరిస్తున్నారని ఏఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు, ఆధారాలను కూడా సమర్పించారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఏఎస్పీ రవి మనోహరాచారి మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు ఎవరైనా అనుమతి లేకుండా వెళ్లి డబ్బులు డిమాండ్ చేసినా, బెదిరింపులకు పాల్పడినా లేదా బలవంతపు వసూళ్లకు ప్రయత్నించినా వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించి, సమగ్రంగా విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. విద్యాసంస్థల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విద్యాసంస్థల భద్రతకు జిల్లా పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఏఎస్పీ స్పష్టం చేశారు. ఏఎస్పీ రవి మనోహరాచారి సానుకూల స్పందనకు అప్పుస్మా తిరుపతి జిల్లా శాఖ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం ఓదెల మల్లన్న ఆలయం....

## పెద్దపట్నం మహోత్సవానికి సర్వం సిద్ధం....

- జులై 12న పెద్ద పట్టణ మహోత్సవం
- ఓదెల మల్లన్న పెద్దపట్న మహోత్సవానికి సర్వం సిద్ధం
- మల్లన్న సేవకు తరలి రానున్న భక్తులు
- శైవాగమ పద్ధతిలో పూజలు
- విద్యుత్ దీపాలతో దేవాలయం అలంకరణ
- అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ఆలయ కమిటీ














**ఓదెల జూలై 10,(విజన్ ఆంధ్ర)**

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామంలో కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి (ఓదెల మల్లన్న)ఆలయం అత్యంత పురాతనమైన మహిన్వితమైన శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రత్యేక పూజలు,జాతరలతో ఆలయం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా గుర్తింపు సంతరించుకుంది. ఈ ఆలయం చాళుక్యుల కాలంనాటిదిగా భావించబడుతుంది. కాకతీయుల కాలంలో (క్రీ.శ 1300 మధ్యకాలంలో)పునర్నిర్మించబడినట్లు శాసనాలు చెబుతున్నాయి.తెలంగాణ శ్రీశైలం మల్లికార్జున స్వామిగా ఓదెల మల్లన్న స్వామిని భక్తులు కొలుస్తారు. అంతేకాక ఇక్కడ స్వయంభులింగంగా వెలసిన మహాశివుని పంకజ మహామునిశ్వరుడు నిత్యం కొలుస్తూ తపస్సు చేసేవాడని ప్రతీతి. చింత గుట్ట ఓదెలు అనే రైతు సేద్యం చేస్తుండగా నాగలి కర్ర పుట్టలోని శివలింగానికి తగిలిందట,ఆ తాకిన గాయం ఇప్పటికీ శివలింగంపై ఉన్నట్లు చెబుతారు.ప్రతి ఏడాది ఆలయంలో ఉగాది నుంచి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి.ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జూలై నెలలో పెద్దపట్నం, అగ్నిగుండ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఆలయంలో జులాయి 12, 13 తేదీలలో పెద్ద పట్నం,అగ్నిగుండ మహోత్సవాలు జరగనున్నాయి.అన్ని ఆలయాల జాతర ఉగాదితో పూర్తయితే ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మాత్రం జాతర ఉగాది నుంచి ప్రారంభమై దాదాపుగా 5 నెలలు సాగుతుంది.ఈ జాతర ప్రతి బుధ, ఆదివారాల్లో భక్తుల తో రద్దీ ఎక్కువగా ఉంటుంది. జూలై 12 ఆదివారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు నిత్యోత్సవం, 9 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు శ్రీ గణపతి పూజ, శివ పుణ్యా వాచనం,శివ యాగ మండప స్థాపన,సుంకు బియ్యం, రాత్రి 10 గంటలకు అగ్నిగుండం ప్రజ్వలన తరనంతరం పెద్ద పట్నం కార్యక్రమం జరుగుతుంది. జూలై 13 సోమవారం ఉదయం 5 గంటలకు అగ్నిగుండ ప్రవేశం,నిత్యోత్సవం,8 గంటల నుంచి 12 గంటల వరకు దక్ష యాగం, కథా శ్రవణం తదనంతరం వ ం ఎ ్ శ న ా ్య న ్ ఎ ్ ా ం ్ వ క ్ రుద్రాభిషేకం,విజయోత్సవం,తీర్థ ప్రసాదాల వితరణ,పండిత సన్మాన కార్యక్రమాలు జరుగుతాయి. దీంతో ఓదెల మల్లికార్జున స్వామి జాతర ముగుస్తుంది. ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. పెద్దపట్నం అగ్నిగుండ మహోత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల కాక ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం పొందుతారు. ఓదెల మల్లన్న సన్నిధిలో సీతారాముల దేవాలయం ఉండడం ఇక్కడే ఆలయ విశేషం. ఇక్కడ ఆలయంలో ఎక్కడా లేనివిధంగా ఖండెల రాముడు విగ్రహం అందర్నీ ఆకర్షిస్తుంది. మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేకంగా రాజగోపురం నిర్మించడం దేవాలయానికి ప్రధాన ద్వారంగా బాసిల్లుతుంది ఇక్కడ నిత్యం శైవాగమ పద్ధతిలో పూజలు చేయడం శివ పూజ సహస్ర నామార్చన రుద్రాభిషేకం చేయడం ఆనావర్తిగా వస్తుంది. ఆలయాన్ని పెద్దపట్నం మహోత్సవానికి రంగురంగుల సిరీస్ బల్బులతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

### పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రం ఓదెల మల్లన్న ఆలయం...

- ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రం శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం. భక్తులు కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని కొలుస్తారు. ఆలయంలో ప్రతి ఏడాది జులై నెలలో పెద్దపట్నం అగ్నిగుండ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.ఈ ఏడాది జూలై 12 తేదీ న పెద్దపట్నం తో ప్రారంభమై 13 తేదీ న అగ్నిగుండ మహోత్సవంతో ముగుస్తుంది. జూలై 12 తేదీన ఉదయం 5 గంటలకు నిత్యోత్సవంతో మొదలై గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. రాత్రి 10 గంటలకు అగ్నిగుండం ప్రజ్వలన అనంతరం పెద్దపట్న మహోత్సవం ఉంటుంది. సోమవారం ఉదయం 5 గంటలకు అగ్నిగుండం మహోత్సవం తో జాతర ముగుస్తుంది.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం:

- సదయ్య , ఓదెల దేవస్థానం ఈవో



పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానంలో జులై 12 ఆదివారం పెద్ద పట్టణం నిర్వహిస్తున్నామన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.






# మా ప్రాణాలు పోతే తప్ప మా పాఠశాలను పట్టించుకోరా ?

- నార్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో తప్పిన పెను ప్రమాదం
- పాఠశాలలో పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- 85 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాలలో కొనసాగుతున్న నేటి బాలల విద్యాభ్యాసాలు
- ప్రమాదం ఎప్పుడైనా జరగొచ్చు ముందే పసిగట్టి భవనాన్ని పడగొట్టి, నూతన భవనం నిర్మించండి
- జిల్లా అధికారులను కోరుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు



కొల్లాపూర్ జూలై 10 : (విజన్ ఆంధ్ర) : 85 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి గది పై కప్పు కూలిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు తెలిపిన వార్త వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో గత 85 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులు ఉన్నాయి. పాఠశాల భవనం గోడల మధ్య రావి చెట్లు ఏపుగా పెరిగి చెట్టు వేర్లు పాఠశాల గోడల మధ్య బలంగా పెరుగుతూ పోతున్నాయి, ఇక శుక్రవారం ఉదయం పాఠశాలలో ప్రార్థన ముగింపు పై విద్యార్థులు తరగతి గదిలో కూర్చున్న కొద్దిసేపటికే 4వ తరగతి గది బ్లాక్ బోర్డు ప్రదేశంలో పై కప్పు ఒక్కసారిగా పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి క్లాస్ టీచర్ సత్యనారాయణతో పాటు మరో 15 మంది విద్యార్థులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ మీడియా ముందు మాట్లాడారు. వర్ష కాలం వస్తే మాపాఠశాల గదులలో వర్షపు నీటితో నిండిపోతాయని, కొన్ని గదులలో పెచ్చులు ఊడిపడి ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. 85 ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల కావడంతో పూర్తిగా శిథిలా వ్యవస్థను చేరుకుందని ఆయన తెలిపారు. జరగరాని పెద్ద ప్రమాదం జరగకముందే జిల్లా విద్యాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని అప్పటివరకు వేరే చోటికి మార్చాలని ఆయన కోరారు.

# కమ్యూనిటీ హాళ్లలో కుప్పలుగా ఎస్ఐఆర్ ఫారాలు..

- కదలని బీఎల్‌వోలు......పర్యవేక్షించని అధికారులు
- పత్రాలు సమర్పించేది బీఎల్‌వోకా..? లేక సర్కిల్ కార్యాలయంలోనా..?
- హెల్ప్ లైన్ పనిచేయదు.... డిప్యూటీ కమిషనర్ ఫోన్‌కు స్పందన కరువు..
- అయోమయంలో బోడుప్పల్ సర్కిల్ ఓటర్లు




బోడుప్పల్,జూలై 10(విజన్ ఆంధ్రప్రతినిధి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గందరగోళంగా సాగుతోందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇంటింటికీ చేరాల్సిన ఎస్ఐఆర్ ఫారాలు ప్రజల చేతికి అందకుండా కమ్యూనిటీ హాళ్లలో కుప్పలుగా ఉండటం, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందించి వివరాలు సేకరించాల్సి ఉండగా, చాలాచోట్ల ప్రజలే ఫారాల కోసం తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు.ఫారాలు ఇంటికే వస్తాయా... లేక సర్కిల్ కార్యాలయానికి వెళ్లి తీసుకోవాలా... అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పే పరిస్థితి లేదని ఓటర్లు అంటున్నారు. ఒక అధికారి ఒక మాట, మరో అధికారి మరో మాట చెప్పడంతో గందరగోళం మరింత పెరిగిందని చెబుతున్నారు.నింపిన పత్రాలను బీఎల్‌వోకు ఇవ్వాలా.. లేక సర్కిల్ కార్యాలయంలో సమర్పించాలా..అనే అంశంలోనూ స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఒకే విధమైన మార్గదర్శకాలు ప్రజలకు అందకపోవడం ప్రశ్నలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారా లేదా అనే అంశాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై తక్షణ చర్యలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.ప్రజలకు సహాయం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ పనిచేయడం లేదని, డిప్యూటీ కమిషనర్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లభించడం లేదని ఓటర్లు వాపోతున్నారు. ప్రజల సందేహాలు నివృత్తి కాకపోవడంతో గడువు సమీపిస్తున్న కొద్దీ ఆందోళన పెరుగుతోందని చెబుతున్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల్లో నెలకొన్న ఈ సందేహాలు, ఫిర్యాదులపై ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి స్పష్టత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఓటర్లు కోరుతున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.